PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd. No. H/HD 231—Licenced to Post Without Prepayment. — హైదరాబాద్ మంగళవారం 5-5-1981 — సంపుటం: 68 — సంచిక: 33 — పుటలు: 8 — వెల: 45 పైసలు — ★ HYDERABAD EDITION

తత్త్వవిజ్ఞాన-మోక్షవిచారం
ఆంధ్రపత్రికలో
ప్రతి బుధవారం
హైదరాబాద్ బజార్
(మీ ప్రకటనలు యివ్వండి)

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ
పదిహేనురోజులకొకసారి
ప్రతినెలలో
8 మరియు 23 తేదీలలో
ప్రత్యేక బహుమతి:
రూ. 2,000,000
(అన్ని పరిసరులకు చెల్లు)

హోం మంత్రి, ముఖ్యమంత్రి రాజీనామాలకై ప్రతిపక్షాల డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 4:

నగరంలో గూండాలకు హోంమంత్రి మద్దతు ఇస్తున్నట్లు, సర్వం అరాజకం దృష్ట్యా హోం మంత్రి, ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని శాసనమండలి సోమవారం ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు.

హోంమంత్రి, నగర పోలీస్ మాజీ కమిషనర్ పరస్పరం చేసుకున్న ఆరోపణల్లో న్యాయం వివరణ జరిపించాలని కూడా వారు కోరారు. ఈ వివరణకై వివరణ జరిపించాలని కోరుతూ అధికార పక్ష సభ్యులు కూడా మాట్లాడారు.

గూండాలతో హోంమంత్రికి సంబంధం లేదని, పోలీస్ డైరెక్టర్ జనరల్ (డి. జి. పి.) ప్రకటన చేయడానికి (శ్రీ వి. రామారావు (భా. జ.) అభ్యంతరం చెప్పారు. మంత్రిని కాని, గూండాలను కాని, మాజీ కమిషనరును గాని విచారించ కుండానే డి. జి. పి. ఈ ప్రకటన చేశారని అన్నారు.

జరిగిన భద్రతా చట్టం క్రింద అరెస్టయిన గూండాలు పత్రికలకు ప్రకటనలు విడుదల చేయడం ఏర్పాటుగా వుందని మీడియా తమను తప్పుపట్టినట్టు ఎదురైన తమను కూడా కొనడానికి అనుమతించలేదని శ్రీ రామారావు చెప్పారు.

పోలీసులు గూండాల (పజాయను పత్రికా వార్తాలేఖరులకు సంబంధాలు చేరాలని, వి అనుమతించమని అన్నారు. శాంతిభద్రతల పరిస్థితి క్షీణించింది. పోలీసులో విభేదాలు నెలకొన్నాయి. ఒక పోలీసుద్యోగికి హోంమంత్రి నాయుడుని అడుగు అరోపించారు.

ఈ మొత్తం సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలని, విచారణ జరిగే వరకు హోంమంత్రిని, శ్రీ వి(శ్రీనివాసులు రాజీనామా చేయాలని, డి. జి. పి.ని కూడా శ్రీ వి(శ్రీనివాస్‌లాగా సెలవుపై పంపాలని ఆయన అన్నారు.

ఈ సంఘటనపై సభలో దాదాపు గంటన్నరసేపు తీవ్ర వాగ్వాదంతో కూడిన చర్చ కొనసాగింది. హోంమంత్రి సమాధానం చెప్పడానికి కూడా అవకాశం దొరకలేదు. ముఖ్యమంత్రి కూడా ప్రతిపక్ష సభ్యులు కల్పిస్తున్న అంతరాయాలు. సభ్య సమాధానం చెప్పారు

మాజీ కమిషనర్ హోంమంత్రిపై చేసిన ఆరోపణల్లో వాస్తవం వివరణ అవసరమని శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి (ఫ. జ.) అభిప్రాయం వ్యక్తం చేశారు.

హోంమంత్రికి తమకు సంబంధం వుందని పోలీసుల బెదిరిస్తూ గూండా నాయకుడు కొత్త దాన్ (ప్రకటన చేశాడని, ఇందులో నిజం ఎంత, కాదు, ఏ ప్రకటన పోలీసు పరిశీలించి సరిదిద్దుతుని శ్రీ కె. ఎల్. నరసింహారావు (స) ప్రశ్నించారు. హోంమంత్రి రాజీనామా చేస్తేనే, వాస్తవం న్యాయ విచారణలో ఇయక్షు పడుతుందనిడి.జి.పి మాజీ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని

[3 వ పేజీ చూడుడు]

నగరంలో మళ్లీ గూండాల స్వైరవిహారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 4

నగరంలో నిన్న అర్ధరాత్రి మరోసారి గూండాల స్వైర విహారం జరిగింది.

మోజాంజాహి మార్కెట్ వద్ద టీండి చిత్తుగా తాగి ఒక ఆటోలో బయలు దేరిన నలుగురు గూండాలు త్రోవ పోయేవారు కనబడినవారందర్నీ చితక తన్నుతూ చివరికి రోడ్డు దరికి పోయారు

వీరు మోజాంజాహి మార్కెట్ వద్దనుండి వస్తూ ఒకచోట ఆగి అక్కడున్న వారందర్నీ కర్రతో కొట్టి రివ్వున లక్కడి కండ పోయారు అలరువారు రాత్రి 12 గంటల వేళ లక్ష్మీనారాయణ్ కాలనీలో కొట్టారు. లక్కడ వారి చేతుల్లో తన్నులు తిన్న మరో ఒక పత్రికా విలేకరి, ఒక స్త్రీ కూడా వున్నారు

కాజీపేట్ ఆఫీసు దగ్గర ఈ విలేకరిపై దాడి జరిగింది అక్కడి కండ గూండాల్లు వస్త్రగాయపట్టేవరకు దెబ్బలు కొట్టారు

గూండాల స్వైర విహారం గురించి పోలీసులకు తెలియజేయగా వెంటనే కైరైక్ వ్యాన్లకు పెట్టి పోలీసు ఎంపరు ఒకవ్యాను ఎక్కి వెంటాడి పట్టుకోవడం అటకాయించింది నలుగురు గూండాలు దొరికిపోయారు

ఈ సంఘటన గురించి నగర మేయర్ శ్రీ జి. ఎం. అంజయ్య (ఇ. కాం) శ్రీ వి. రామారావు ప్రస్తావించారు

నగరంలో సాయుధ ముఠా దోపిడి

హైదరాబాదు, మే 4: నగరంలోని జాబిలి హిల్స్ ప్రాంతంలో దారాలు దిగుమతి సాయుధ వ్యక్తులు కర్రలు, కత్తులతో దాడిచేసి 12 గంటల్లో లక్ష్మీనారాయణ కాలనీలో కొట్టారు. లక్కడ వారి చేతుల్లో తన్నులు తిన్న మరో ఒక పత్రికా విలేకరి, ఒక స్త్రీ కూడా వున్నారు

కాజీపేట్ ఆఫీసు దగ్గర ఈ విలేకరిపై దాడి జరిగింది అక్కడి కండ గూండాల్లు వస్త్రగాయపట్టేవరకు దెబ్బలు కొట్టారు

గూండాల స్వైర విహారం గురించి పోలీసులకు తెలియజేయగా వెంటనే కైరైక్ వ్యాన్లకు పెట్టి పోలీసు ఎంపరు ఒకవ్యాను ఎక్కి వెంటాడి పట్టుకోవడం అటకాయించింది నలుగురు గూండాలు దొరికిపోయారు

ఈ సంఘటన గురించి నగర మేయర్ శ్రీ జి. ఎం. అంజయ్య (ఇ. కాం) శ్రీ వి. రామారావు ప్రస్తావించారు

అసెంబ్లీలో నిద్రిస్తే తప్పు లేదు: గుర్రు పెడితేనే....

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మే 4: శాసన సభ సూచనలో సభ్యులు నిద్ర పోవడం తప్పు కాదా? సభ్యులు నిద్ర పోతున్నారని ఈ సభలో శ్రీ వి. సూర్యారెడ్డి బాధపడ్డారు.

మొన్న విద్యాబిల్లు పై చర్చ రాత్రి (ఆరు) జరుగుతూ, శ్రీ వి. అంజయ్య (ఇ. కాం) దేవి, లు (ప్రజా) శ్రీ వి. వెంకటరామయ్య (ఇ. కాం) శ్రీ వి. సత్యనారాయణ తదితరులు నిద్రపోతున్నారని, వారు గురక పెడుతున్నారని సభ్యులు ఫిర్యాదు చేశారు.

నేనే ఇరిగేషన్ మంత్రి శ్రీ సత్యన్నారాయణ, విద్యాశాఖ మంత్రి శ్రీ పత్రారెడ్డి దోపిడి బంగారు (క్రాంతాన్ని నిలదీస్తున్నారు.

అసెంబ్లీలో ఎంట్రెన్స్ విద్యార్థులారా!

★ మమ్ములను యితరులతో పోల్చకండి.
★ మా రీకా ఫలితాలు నెంబర్లతో సహా మీరు చూస్తూనే వున్నారు.
★ మా పూర్వ విద్యార్థులకు మా కోచింగ్ సంగతి తెలుసు. వారే మీకూ మాకూ వారధి.
★ ఇంజినీరింగ్, మెడికల్ ఫస్ట్ బ్యాచ్ క్లాసులు మే 13 నుండి ప్రారంభం. ఆ రోజుకు మీ ప్రాక్టికల్స్ కాకపోతే 17 వ తేదీ వరకు చేరవచ్చు.
★ డిగ్రీచదువుతున్నవారు మెడికల్ ఎంట్రెన్సుకు రెండవ బ్యాచ్‌లో చేరడం మంచిది క్లాసులు జూన్ 1 నుండి. వారికి మే 15 తర్వాత రిజర్వేషన్స్
★ ఇంజినీరింగ్ 2 వ బ్యాచ్ లేదు.
★ ఫస్టుబ్యాచ్ వారికి మే 1 తర్వాత పోస్టుద్వారా రిజర్వేషన్ ఉండదు. పరీక్షలయిన తర్వాత స్వయముగా వచ్చి చేరవచ్చు, సీట్లు ఉన్నంత వరకు.
★ ఎఫ్. సి. వారికి గ్రూపులో 70% రానివారికి ప్రత్యేక సెక్షన్సు కలవు.
★ బాలికల హాస్టలు విషయం మాత్రం ముందుగా వ్రాయండి. ఇది మీ

బాడీ పేట
రవి కళాశాల: గుంటూరు-2.
ఫోన్లు: 20917, 21192 & 21545

1980వ సం. ఇంజినీరింగ్ ఎంట్రెన్స్ పరీక్షా ఫలితాలు:
33, 62, 131, 169, 293, 337, 339, 340, 353, 430, 489, 528, 561, 640, 686, 777, 835, 1021, 1054, 1062, 1069, 1082, 1090, 1217, 1227, 1262, 1350, 1407, 1484, 1887, 1997, 2542, 2569, 2990, 3067, 3345, 3351, 3532, 3841, 3955, 3989, 4153, 4417, 4455, 4507, 4575, 4584, 4587, 4634, 4675, 4959, 5022, 5138, 5570, 5976, 6544, 6984, 6991, 7885, 7886, 8469, 10362, 10539, 10560, 12531, 12628, 12913, 12947, 12951, 14254, 15199, 15396, 15498, 15746, 15962.

శాసనసభలో హోమాంస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 4:

నగర పోలీస్ కమిషనర్ శ్రీ పి. వి. పద్మరాజు హత్యకు తీర్మానం ముందు చేయాలా, లేక ఇటీవల నగరంలో జరిగిన గూండా చర్యలకు 329వ నిబంధన కింద చర్చించడమే అంశాన్ని ముందు చర్చించాలా? అనే విషయంపై సోమవారం ఉదయం శాసనసభలో తర్జన భర్జన జరిగింది.

హత్యకు తీర్మానానికి ప్రాధాన్యత యివ్వాలని కాంగ్రెస్ (ఇ) సభ్యుడు శ్రీ సర్దార్ రెడ్డి (శ్రీనివాసులురెడ్డి), 329వ నిబంధన కింద అత్యంత ప్రధానమైన ప్రజా సమస్యగా చర్చించే అంశాన్ని ముందుగా చర్చించాలని ప్రతిపక్ష నాయకులు శ్రీ పి. సుందరయ్య, శ్రీ ఎం. వెంకయ్య నాయుడు వాదించారు.

ప్రశ్నోత్తరాలు ముగిసిన వెంటనే శ్రీ పి(శ్రీనివాస్‌పై హత్యకు తీర్మానం గురించి ప్రస్తావించడానికి శ్రీ శ్రీనివాసులురెడ్డి లేచినప్పుడు, మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సుందరయ్య ధర్మ సందేహాన్ని లేవనెత్తారు

సభాపతి శ్రీ కోన (ప్రభాకరరావు సూటిగాడుతూ 329వ నిబంధన క్రింద చాలా నోటీసులు వచ్చాయని, నాటిని కార్యాలయానికి నివేదించామని, శ్రీ శ్రీనివాసులురెడ్డి హత్యకు తీర్మానం గురించి ప్రస్తావిస్తానని ఆయనతో కోరాలని, ఈ అంశంలో 329వ నిబంధన వస్తే, హత్యకు తీర్మానాన్ని తీసుకోమని అన్నారు. అప్పుడు 329వ నిబంధన క్రింద గల నోటీసు ముందు తీర్మానం వస్తుని సభాపతి అన్నారు.

శ్రీ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, శ్రీ పి(శ్రీనివాస్ పత్రికా ప్రకటనల చేయడం ద్వారా సభ హక్కులకు భంగం కలిగించారని, విమర్శించారు. రాజధానిలో గూండాల స్వైర విహారం చేసిన ఉదంతం గురించి సభ చర్చించిందని, ఆ విషయం పరిష్కారం సభ చేపట్టిందని, హోంమంత్రి చర్యకు సమాధానమిచ్చారని, - కమిషనర్ పత్రికా గోష్ఠి పెట్టి మంత్రిపై ఆరోపణలు చేశారని, ఆయన సభను ధిక్కరించారని, శాంతి భద్రతలు క్షీణించాయని, కమిషనర్ శ్రీ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. కమిషనర్ తాను: (ప్రభుత్వోద్యగినని విషయం విస్మరించ రాదని, శ్రీ శ్రీనివాసులు. రెడ్డి అన్నారు.

ఆరోపణలు వెరు, సభాహక్కులు వేరు అని శ్రీ శ్రీనివాసులు రెడ్డి వాదిస్తూ, 173వ నిబంధన క్రింద హక్కుల తీర్మానాన్ని సరుగారి హక్కుల సంఘానికి నివేదించ వలసిందిగా సభాపతిని కోరారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య మాట్లాడుతూ, నగరంలో శాంతి భద్రతలు దెబ్బతిన్నందున 329వ నిబంధన క్రింద నోటీసు ఇవ్వమని, అన్నారు. గూండాల స్వైర విహారం చేసి, విధ్వంస వాతావరణ జరిపారని, పోలీసు అధికారులు ఒకరికొకరు ప్రకటనలు చేస్తున్నారని, హోంమంత్రిపై ఆరోపణలు చేయబడినవని, శాంతి భద్రతలు క్షీణించాయని, కమిషనర్ పత్రికా గోష్ఠి పెట్టి మంత్రిపై ఆరోపణలు చేశారని, ఆయన సభను ధిక్కరించారని, దుష్ట సంప్రదాయాన్ని పుట్టించారని,

(4వ పేజీ చూడుడు)

ప్రధానిచే బీహార్ షరాఫ్ సందర్శన

పాట్నా, మే 4:

నలుగు వ్యవసాయ కార్మిక కుటుంబాలు సంగా వ్యవహరించడంతోనే ప్రధాని శ్రీమతి గాంధీ బీహార్ షరాఫ్ వద్దకు అధికారులను కోరారు.

నలందాజిల్లా ప్రధాన పట్టణం బీహార్ షరాఫ్‌తో రెండు వర్గాల ప్రజల నడ్డ గురువారం నుండి ఒకరుకున్న కొట్లాటలో ఇప్పటికి 36 మంది మరణించారు. అధికారులు సోమవారం ప్రకటించారు. కర్ఫ్యూ అమలులోనున్న ఈ పట్టణాన్ని ప్రధాని శ్రీమతి గాంధీ నేడు సందర్శించారు.

ప్రధాని నేటి సాయంత్రం 4—45 గంటలకు విమానంలో పాట్నాకు వచ్చి వెంటనే కారులో బీహార్ షరాఫ్ వెళ్లారు. అదే వెంట రైల్వేమంత్రి శ్రీ కేదార్ పాండ, బీహార్ గవర్నర్ శ్రీ కె. ఆర్. కిద్వాయ్, ముఖ్యమంత్రి డాక్టర్ జగన్నాథ్ మిశ్రా కూడా వున్నారు.

బీహార్ షరాఫ్‌లో ప్రధాని గంట పాటు గడిపారు. అక్కడ జరిగిన దాడులబాధితులను చూసి అమె చలించి పోయారు. కర్ఫ్యూ ప్రాంతాలను, బాధితుల కోసం ప్రారంభించిన సహాయ కేంద్రాలను అమె సందర్శించారు.

ప్రధాని ఆ పర్యాటన వెంటనే ముగించి, రాజధాని నగరానికి తిరిగి వెళ్లారు. నగర్లో ముందు పాట్నా విమానాశ్రయంలో పత్రికా విలేకరులు కూడుకున్నారు. అయ్యా పత్రికలకు వార్తా చదివి అమె అన్నారు. బీహార్ షరాఫ్‌లో పరిస్థితి గురించి విలేకరులు అడుగు (ప్రశ్నలకు, ఈమే సమాధానం చెప్పడానికి ఇష్టపడక, ఆ విషయం చేయడానికి ప్రయత్నం చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు అని అమె అన్నారు.

నలందాన్ని మళ్లీ పరిస్థితులు కల్పించడంలో మరణించిన సంఖ్య 42 కు చేరుకున్నట్లు బీహార్ ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథ్ మిశ్రా అధికారులు అన్నారు. ఏడు నెలల్లోనే నలందా జిల్లాలోనే ఇదే మొదటి సారి. ఇక్కడ ఇప్పటికి 36 మంది మరణించారు. అధికారులు సోమవారం ప్రకటించారు.

ఇళ్లు ఖాళీచేయని ఫలితం!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 4:

[illegible]

విద్యాబిల్లు ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 4:

రాష్ట్ర శాసనసభ ఆంధ్రప్రదేశ్ (సవరణ) విద్యా బిల్లును సోమవారం రాత్రి మూడ్లు వ్యాపారాలతో ఆమోదించింది. దీనికి సంబంధించి రాత్రి సమావేశం సమాధానం సంబంధించి.

ప్రభుత్వాలు ప్రయోగించ ప్రయోజనం, విద్యాసంస్థ నిర్వహణకు సంబంధించిన వ్యవహారాలకు సభ ఆమోదించింది.

సెకండరీ స్కూళ్లలో సేవ్యపై నిలిపివేయడం వ్యవసాయ కార్మికుల కూడా చేర్చవలసిన ప్రభుత్వాలు తెచ్చిన సవరణ ప్రతిపాదనలు ఆమోదించింది.

హోంమంత్రి తమకు సంబంధం వుందని పోలీసుల బెదిరిస్తూ గూండా నాయకుడు కొత్త దాన్ (ప్రకటన చేశాడని, ఇందులో నిజం ఎంత, కాదు, ఏ ప్రకటన పోలీసు పరిశీలించి సరిదిద్దుతుని శ్రీ కె. ఎల్. నరసింహారావు (స) ప్రశ్నించారు. హోంమంత్రి రాజీనామా చేస్తేనే, వాస్తవం న్యాయ విచారణలో ఇయక్షు పడుతుందనిడి.జి.పి మాజీ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని

జనమేజయుని నుంచి అంజయ్య వరకు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 4:

మహాభారతంలోని జనమేజయుని నుంచి ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య హోంమంత్రి శ్రీ ప్రభాకర్‌రెడ్డి వరకు, గిరిజనులను పూజకోసం కొన్నారు. శాసనమండలిలో శ్రీ ఎం. మాధవరావు (లో) లవపించారు

జనమేజయుడు సర్పాలనే గిరిజనులను యాగంచేసి జరిపాడని అన్నారు. భగుడు కూడా కొందరు మహాయాగం గిరిజనులను అలివేసేసి తర్వాతే, క్షేత్ర యాత్రకు బయల్దేరినట్లు "భగుసంశం" గ్రంథంలో చరిత్రపరిక ఆధారాలు వున్నాయని ఆయన చెప్పారు.

గోండులను చట్టాలకు విల్చి, నిజాం (ప్రభుత్వం 1940 లో వారిపై కాల్పులు జరిపి చంపిందని అన్నారు. (ప్రస్తుత (ప్రభుత్వం నిజాం వారసత్వాన్ని పునికి పుచ్చుకున్నదని ఆయన విమర్శించారు.

తరతరాలుగా అడవులలో వుంటున్న గోండులను సహజంగా తమ భూములపై యాజమాన్యం హక్కు వుండాలని అన్నారు.

ప్రధాని విదేశీపర్యటన

న్యూఢిల్లీ, మే 4:

ప్రధాని శ్రీమతి గాంధీ మంగళవారం జపాన్ బయల్దేరి వెళ్తున్నారు. అదే తొమ్మిది రోజులు విదేశాల్లో వుంటారు. కువాయిట్, దుబాయ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు సందర్శిస్తారు.

ప్రధాని జపాన్ (ప్రయాణ ఆహ్వాన సంస్థ సమావేశంలో బుధవారంనాడు (ప్రసంగించి తర్వాత కాన్బెరా, బాలీ వెళ్తారు.

మే 13వ తేదీ స్వదేశం తిరిగి వస్తారు.

వాల ధర హెచ్చింపు

హైదరాబాదు, మే 4:

పంచదార, అమ్మకం ధరలు పెంచడానికి ఏ ఏ తేదీలలో పెంచాలని నిర్ణయించి నట్లు రాష్ట్ర ఆహార సంబంధ శాఖామంత్రి శ్రీ రాంచన్ వెల్లడించారు.

గత, అప్పటి పంచదార ధర తేడాలకు మధ్య 9 పైసలు మించి 15 పైసలు వరకూ పెంచాలని, పంచదార ధర పెరిగినందువల్ల అమ్మకం ధర కిలోకు కంటే తేడాలకు 10 పైసలు పెంచాలని నిర్ణయించినట్లు పౌరసరఫరా శాఖామంత్రి శ్రీ రాంచన్ వెల్లడించారు.

[illegible]

ముఖ్యమంత్రి ఢిల్లీ (ప్రయాణం

హైదరాబాద్, మే 4:

ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య సోమవారం రాత్రి ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. అదివు మంగళవారం ఉదయం తిరిగి వస్తారు.

అజ్మీర్ ఎక్స్‌ప్రెస్ రద్దు

హైదరాబాద్, మే 4:

అజ్మీర్—అలువాలా ముఖ్యమైనదిగా వున్న రాజధాని ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడ్డ నట్లు సికింద్రాబాద్ రైల్వే అధికారులు (ప్రకటించారు.

ఒంగోలు వ్యవసాయ శాఖ డిపోలో ఎరువుల గల్లంతు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మే 4

ఒంగోలు కేంద్ర వ్యవసాయ డిపోలో ఎరువుల గల్లంతుకు సూత్రధారి వ్యవసాయ అధికారి బాధ్యుడని, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు సోమవారం ఉదయం శాసనసభలో తెలియజేశారు.

శ్రీ ఎం. సంజీవయ్య నాయుడు (వి.జి.పి.) (ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఒంగోలు వ్యవసాయ డిపోలో రు. 3.84 లక్షల విలువగల ఎరువుల గల్లంతు కని పట్టారని అన్నారు. దీని పరిశీలించి విచారణ జరిపారు. ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారని, వ్యవసాయ శాఖ డైరెక్టరు కార్యాలయానికి చెందిన డిప్యూటీ డైరెక్టర్ శాఖాపరంగా విచారణాధికారిగా నియమించబడ్డారని, అయన నివేదిక అందవలసి వుందని, శ్రీ భాస్కరరావు చెప్పారు.

ఎరువుల గల్లంతులకు బాధ్యులైన సహాయ వ్యవసాయాధికారి 8—6—80న గిడ్డంగులకు బదిలీ అయ్యారని అయ్యారు. ఆ అధికారి ప్రస్తుతం ఒంగోలు కేంద్ర వ్యవసాయ డిపోలో ఎరువుల గల్లంతుకు సూత్రధారి అని మంత్రి జవాబిచ్చారు. ఆ అధికారి ఎరువుల గల్లంతుకు సూత్రధారి అయినట్లు ఆధారాలు లభించాయని, ఎరువుల ధరలను కేంద్ర (ప్రభుత్వం పెంచినందున, అతడు ఎరువుల విక్రయంలో మోసాన్ని తలపెట్టాడని శ్రీ భాస్కరరావు తెల్పారు.

శ్రీ ఎం. హెచ్. విఠల్ రెడ్డి (కమ్యూ) అడిగిన (ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, గోడౌన్లకు స్వాధీనం చేసుకోవడానికి మూడు మాసాలు పట్టిందని, ఎరువుల గల్లంతుకు కారకులైన అధికారి బదిలీ అయినప్పుడు, చార్జ్ అప్పగించ లేదా, గోడౌన్లకు తాళాలు సమర్పించ పట్టిపోయారని మంత్రి వివరించారు.

అతడిని సస్పెండ్ చేశారని, ముందుగా బెయిల్ పొందడం వల్ల, అరెస్టు చేసి ఏడు కలుగ లేదని మరో (ప్రశ్నకు శ్రీ భాస్కరరావు బదులు చెప్పారు.

ఒంగోలులోని వ్యవసాయాధికారి డిప్యూటీ డైరెక్టర్ సమక్షంలో నేర పరిశోధక శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నప్పుడు లక్షలు ఇవ్వని అధికారి ఎవ్వరు అని అడిగిన (ప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు. ఆ అధికారి ఎవ్వరు అయ్యారు అయ్యారు. ఆ అధికారి ఎవ్వరు అయ్యారు. ఆ అధికారి ఎవ్వరు అయ్యారు. ఆ అధికారి ఎవ్వర

మెడికల్ మరియు ఇంజనీరింగ్ ఎంట్రెన్స్

క్లాసులు - మే 15 నుండి

బాలికలకు హాస్టలు వసతి కలదు.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఎడ్యుకేషన్

స్టేట్ బ్యాంక్ దగ్గర, కర్నూలు - 518004

రాష్ట్రానికి 3 మత్స్య కార్పొరేషన్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 4 : రాష్ట్రంలో మత్స్యపరిశ్రమ అభివృద్ధికి అనువుగా మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు మత్స్యశాఖ మంత్రి శ్రీ గోకా రామస్వామి వెల్లడించారు.

ఆదివారం ఉదయం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న సంస్థకు తోడుగా మరో రెండు ఏర్పాటు కాగలవని ఆయన అన్నారు.

ఒకసంస్థ ప్రత్యేకంగా సముద్రంలోతట్టు ప్రాంతాల్లో చేపల పట్టే కార్యక్రమాన్ని అభివృద్ధి పరుస్తుందని ఆయన చెప్పారు.

ఆంధ్ర, తెలంగాణాల క్రింద విడివిడిగా ఉన్న సహకార సంస్థలను ఒకే సమాన్యగా ఏర్పాటు కాగలదని, తద్వారా రాష్ట్రంలో మత్స్య పరిశ్రమ సమగ్రాభివృద్ధికి దోహదకారి కాగలదని ఆయన చెప్పారు.

పూర్వం మత్స్యశాఖ క్రింద ఉండి, ఇప్పుడు పంచాయతీల క్రింద ఉన్న చెరువుల నన్నిటినీ, తిరిగి శాఖ క్రిందకు తెచ్చేందుకు వచ్చే శాసనసభ సమావేశంలో ఒక బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి చెప్పారు.

కోస్తా ప్రాంతంలో రెండున్నర లక్షల హెక్టార్ల ఉప్పు కయ్యం ప్రాంతం ఉన్నదని, అందులో గుర్తింపబడిన 25వేల హెక్టార్లను చేపల పెంపకం కోసం పదిమంది నిరుద్యోగ విద్యావంతులకు కేటాయించాలని నిర్ణయించుకొన్నామని, మంత్రి చెప్పారు. ముఖ్యంగా సైన్సు గ్రాడ్యుయేట్లకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందని, 500 మంది కాకినాడలో శిక్షణ పొందుతున్నారని ఆయన అన్నారు. శిక్షణా సంస్థలను అన్ని జిల్లాలలోను ఏర్పాటు చేయాలని సంకల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

విశాఖలో కేంద్ర రంగంలో ఏర్పాటవుతున్న శిక్షణా సంస్థ జూన్ నుంచి పని చేయగలదని, ఆయన వెల్లడించారు.

మత్స్య పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలనుగూర్చి చర్చించేందుకు అందుకు సంబంధించిన కేంద్ర మంత్రులతో వచ్చే నెలలో విశాఖలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని మంత్రి చెప్పారు.

బందరులో చేపల రేవు అభివృద్ధి పరచేందుకు వీలుగా సర్వే చేయిస్తున్నామని మంత్రి చెప్పారు.

భవానీపురం (శ్రీకాకుళం) రేవుకు కేంద్రమంత్రి 45 రోజుల్లో తక్కిన చర్యాంక్రమం ఒకటిన్నరకోట్ల రూపాయలు మంజూరు చేసిందని, త్వరలోనే అది చేపట్టబడగలదని ఆయన వెల్లడించారు. విశాఖ, నిజాంపట్నం, కాకినాడ రేవులను ప్రపంచ బ్యాంకు సహాయంతో అభివృద్ధి పరచడానికి ప్రణాళికలు వేసినట్లు ఆయన చెప్పారు.

కార్పేరు ప్రాంతంలో చేపల పెంపకం అభివృద్ధికి అవసరమైతే ఒక ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయగలమని మంత్రి తెలియజేశారు.

జిల్లా మత్స్య పారిశ్రామికాభివృద్ధి సదస్సులు నిర్వహించబడుతున్నాయని, నెల్లూరు, కాకినాడ, విశాఖ సదస్సులు పూర్తి అయ్యాయని మంత్రి తెలిపారు.

రాలుగాయి కిప్రానిక్యూషన్

బెంగుళూరులోని నాలుగు అంతస్తుల విధానసౌధ [సచివాలయం] భవనం పైనించి కిందకు దూకుతానని బెదిరించి కడపన గురువారంనాడు మంత్రులు, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఎనిమిది గంటలపాటు అల్లాడిపోయేట్టు చేసిన ఒక యువకుడు ఇప్పుడు సురక్షితంగానే ఉన్నాడుగాని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించినందుకు ప్రాసిక్యూషన్‌కు గురి అవుతున్నాడు.

ఆ యువకుడు దావణగేరే తాలూకాకు చెందినవాడు. మంత్రులు హుటాహుటిన తమ గదుల్లోంచి బయటికి వచ్చి నీకేం కావాలన్నా యిస్తామని ప్రలోభపెట్టినా అతను ఆ రోజున దిగిరలేదు.

అతను పోలీసు అధికారులతో పేరం ఆడుతుండగా అగ్నిమాపకదళానికి చెందిన ఇద్దరు అతనికి తెలియకుండా పైకెక్కి అతన్ని వడిసి పట్టుకున్నారు.

ఆ యువకుడు ఈ పని చెయ్యక ముందు రోజున న్యూసెన్స్ కేసుమీద పోలీసులు అతన్ని కస్టడీలోకి తీసుకున్నారు. అయితే అతను తప్పించుకుపారిపోయి నిన్నటి పేసుకుని సచివాలయం గోపురం పైకి ఎక్కాడు.

అతన్ని పోలీసులు మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా ఆయన అతన్ని బెయిల్‌పై విడుదల చేశారు.

★ ఖురాన్ పఠనం పోటీ

న్యూఢిల్లీ, మే 4 : న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ఖురాన్ పఠనం పోటీలో పిరియాకు చెందిన క్వారీ షేక్ మహమ్మద్ అరబి కప్పూరికి మొదటి బహుమతి — పదిహేనువేల రూపాయలు—వచ్చింది.

టర్కీకి చెందిన క్వారీ అలీ అనోర్గుకి రెండవ బహుమతి —పదివేల రూపాయలు—వచ్చింది.

పదమూడు దేశాలకు చెందిన ఇరవయినాలుగు మంది క్వారీలు ఈ పోటీలో పాల్గొన్నారు. వారిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. ఈ పఠనం మే 1 న ప్రారంభమయింది. మే 2 పాయంత్రం జరిగిన పోటీలు, బహుమతి ప్రదాన సభకు ఉపరాష్ట్రపతి శ్రీ హిదయతుల్లా అధ్యక్షత వహించారు.

83 లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికలు

(నవ పేజీ తరువాయి)

జనరంగ సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి శ్రీ కె.రోశయ్య ఇప్పుడు నిర్మాణంలో ఉన్న బస్ స్టేషన్లను పూర్తి చేయాలంటే రు. 7 కోట్లు అవసరమన్నారు. మారుమూల ప్రాంతాలలో బస్ స్టేషను నిర్మించాలని ఉద్యోగులకీ, ప్రజా అవసరాలను, ప్రయాణీకుల దృష్టిలో ఉంచుకొని నిర్మాణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

ప్రజలకు సౌకర్యాల కల్పనలో ఆర్. టి. సి. కి నిర్లక్ష్యత ఉండదని ఆయన అన్నారు. సంస్థకు ఇబ్బందులు లేకుండా ఇతోధికంగా సేవ చేసేందుకు, ప్రభుత్వం సంస్థకు ప్రాధాన్యత ఇచ్చి లోన్లు ఇస్తుందని ఉటంకించారు.

జనతా పార్టీ పాలనలో శ్రీమతి ఇందిరా గాంధి ఎన్నో కష్టాలకు గురి కావలసి వచ్చిందనీ, ఆ కష్టాల నుండి విముక్తి చేసిన ఖ్యాతి మెడక్ జిల్లా ప్రజలకు లభ్యమైందని ఆయన అన్నారు.

పేద ప్రజల, బలహీన వర్గాల సమున్నతిని ఒక్క ఇందిరా కాంగ్రెసుకే తప్ప మరే ఇతర పార్టీలు వారికి లేవని ఆయన అన్నారు. కోట్యాధులకే ఉపయోగపడిన బ్యాంకుల్లో 1969 లో 14 బాంకులను శ్రీమతి గాంధి జాతీయం చేశారనీ, తర్వాత అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం 15 వ బ్యాంకును జాతీయం చేసే విధానాన్ని గూర్చి ఆలోచించిన పిదపనే పోటీ చేసిన ఖ్యాతి మెడక్ జిల్లా ప్రజలకు లభ్యమైందని ఆయన అన్నారు.

పేద ప్రజల, బలహీన వర్గాల సముద్ధరణ ఒక్క ఇందిరా కాంగ్రెసుకే తప్ప మరే ఇతర పార్టీలు వారికి లేవని ఆయన అన్నారు. కోట్యాధులకే ఉపయోగపడిన బ్యాంకుల్లో 1969 లో 14 బాంకులను శ్రీమతి గాంధి జాతీయం చేశారనీ, తర్వాత అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం 15 వ బ్యాంకును జాతీయం చేసే విధానాన్ని గూర్చి ఆలోచించిన పిదపనే పోటీ చేసిన ఖ్యాతి మెడక్ జిల్లా ప్రజలకు లభ్యమైందని ఆయన అన్నారు.

భారీ పరిశ్రమల శాఖామంత్రి శ్రీ ఎం. భాగారెడ్డి మాట్లాడుతూ, మెడక్ పరిసరాలలో ప్రభుత్వరంగంలో నిజాం షుగర్ ఫాక్టరీ వారు ఒక చక్కెర కర్మాగారం నెలకొల్పడానికి ప్రతిపాదించారు. రామాయంపేట కొత్త తాలూకా అయినందు వల్ల ఇక్కడ ఇతర ప్రభుత్వ కార్యాలయాల స్థాపనకు కలెక్టర్ సిఫార్సు చేశారని చెప్పారు. రామాయంపేటలో అసుమతి నిర్మాణం ప్రతిపాదన త్వరలో కార్యరూపం దాల్చగల దన్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎల్లయ్య మెడక్ జిల్లాలో అంతరాలు అనుకొంటున్నంత విధంగా అభివృద్ధి కార్యక్రమాలు కార్యరూపంలో జరగడం లేదన్నారు. ఈ కార్యక్రమాల పట్ల అధికారులు శ్రద్ధ తీసుకోవలసి లవి జరగవన్నారు.

రామాయంపేట సమితి సభా సంపర్కార్యక్రమాలు, శాసన మండలి సభ్యులు శ్రీ ఎల్. ముత్యంరెడ్డి ముఖ్యమంత్రితో ఒక వినతి పత్రం సమర్పించారు. రామాయంపేటలో మార్కెట్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.

రోడ్ రవాణా సంస్థ అధ్యక్షులు శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి తమ ప్రసంగంలో రవాణా సంస్థ గత అంబుదాలేళ్ళుగా విస్తరణ కార్యక్రమాల పరిధి తప్ప, ప్రత్యేక బస్ స్టాండ్ కిత్త బస్సుల ఏర్పాటు పట్ల ఆర్థిక సహాయ లేలేదన్నారు.

ఏ ఉద్యమం వచ్చినా ఆర్. టి. సి. బస్సులు పైనే రాళ్ళు వేయడం ఆరంభం అవుతోందనీ, అలా చేయవద్దని ఆయన అన్నారు. సంస్థ మనుగడకు ప్రభుత్వం రు. 24 కోట్లు సహాయం చేయాలని కోరారు.

శ్రీమతి గాంధి హత్యకు కుట్రలు జరుగుతున్నాయనీ, దీనిని అందరూ ముక్తకంఠంతో ఖండించాలని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

యూత్రితనాళ మంత్రి శ్రీ సి. రాజనరసింహ, చక్కెర పరిశ్రమ శాఖామంత్రి శ్రీ టి. బాలాగౌడ్ కూడా ప్రసంగించారు.

రవాణా సంస్థ జనరల్ మేనేజర్ శ్రీ రాజమోహనరావు స్వాగతం చెబుతూ, మెడక్ జిల్లాలోని నర్సాపూర్, గజ్వేల్, దుబ్బాకలలో బస్ స్టేషన్లు నిర్మించాలను కొంటున్నామన్నారు.

మే 1న న్యూఢిల్లీలో జరిగిన సైన్స్, టెక్నాలజీ మంత్రివర్గ సంఘం, సంబంధిత సైన్స్ సలహాసంఘం తొలి సంయుక్త సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తున్నారు.

మద్రాసు మార్కెట్

బొంబాయినుండి పామాలిన్ రాకతో వేరుసెనగ గిలగిల

మద్రాసు, మే 4 : బొంబాయి నుండి పామ్ ఆయిల్ క్వింటాలు రు 1290 లకు (పన్నులేనివో, వెంటనే మద్రాసులో పరిధాకు) ధారాళంగా లభించడం ఈ వారం వ్యాపారంలో ప్రత్యేకత. దీనితో వేరుసెనగనూనె వ్యాపారం మందగించింది. వేసవి వేరుసెనగ రాకడ తగ్గుతున్నప్పటికి ఈ మందగింపు సంభవించింది. బొంబాయి నుండి పామ్‌ఆయిల్‌తో టాంకర్లు వస్తున్నాయని విని, ధరలు పడిపోయాయనే భయంతో, సోమవారంనాడు దిండిగల్, దక్షిణ కేంద్రాలకు వెళ్ళిన గానుగ పరిశ్రమాదులు క్వింటాలుకు రు 1235లు ఇస్తామన్నారు.

సోమవారం రు 1235లతో అరంభమైన వేరుసెనగనూనె మంగళవారంనాటికి రు 1240 లకు పుంజుకొని 85 క్వింటాలులు అమ్ముడు పోయింది (రెండురోజుల్లో సరసరాకు) రెండు పామ్ ఆయిల్ టాంకర్లు బొంబాయినుండివచ్చి చేరాయని వినపడగానే బుధవారంనాడు రు 1230 లకు తగ్గిపోయింది. పామాయిల్ రు 1290 పలికింది మద్రాసుకు 900 టన్నుల పామాయిల్ దిగినట్లు రెండురోజుల్లో సరకు విడుదల కానున్నట్లు వినవచ్చింది. బుధవారంనాడు వేరుసెనగనూనె రు. 1240 ల ధర మీద 57 క్వింటాలులు అమ్ముడుపోయింది. గురువారంనాడు కొనుగోలుదార్లు రు. 1230 లకు సిద్ధపడగా, అమ్మకందార్లు రు 1240 లు అన్నారు. శుక్రవారం మే దినం కనుక సెలవు. శనివారం మధ్యాహ్నం ధర రు. 1240 లు ఉంది.

వారమంతా రోజువారి వేరుసెనగ రాకడ సగటున 350 టన్నులుంది. 80 కె. జి. ల బస్తా పక్కా ధర రు 430/435 లు ఉంది.

పామాలిన్‌కు కొనుగోలుదార్లు ముందు కొన్నన్ని ఎక్కడా పరుకు దొరకడంలేదు. నిల్వలున్న ఒకేఒక వ్యాపారి మార్కెట్‌లో లేడు. ధర మాత్రం నామకః క్వింటాలుకు రు 1300 (డమ్ముతో సహా, పన్ను అదనం) లు పలికింది.

సోమవారం వేరుసెనగ పిండి 70 కె. జి.ల బస్తా రు 130—131 లు (పంచితో సహా) పలికింది. వారంతానికి రు 132/133 లు అయింది.

మార్కెట్ ధరలు

మద్రాసు, మే 3 : గత వారం మార్కెట్‌ధరలు ఈ క్రిందివిధంగా ఉన్నాయః

బియ్యం మొదటి రకం : (నెల్లూరు):

75 కె. జి.	రూ. 235—250
రెండవరకం	రూ. 230—235
బియ్యం క్వింటాల్	రూ. 220—225
పన్ని పాతవి 75 కె.జి.	రూ. 300
కొత్తవి	రూ. 245—250
ఆంధ్ర ముప్పారి (100 కె.జి) కొత్తవి	రూ. 285—300
చిల్లర	రూ. 3.10—4.00
ఇప్పుడు బియ్యం :	
ఆంధ్ర (100 కె.జి.)	రూ. 240
మహారి	260
చిల్లర కె.జి.	రూ. 2.70—3.00
మొత్తం ధాన్యాలు :	
పెజ్జ క్వింటాలు	రూ. 155—156
జొన్న క్వింటాలు	రూ. 160—170
రాగి క్వింటాలు	రూ. 170—173
అనగలు (100 కె.జి)	రూ. 370—380
అనగపప్పు (100 కె.జి)	రూ. 475—490
చిల్లర ధర కిలో	రూ. 5.20
కందులు క్వింటాలు	రూ. 310—350
కందిపప్పు క్వింటాలు	రూ. 445—500
చిల్లర ధర కిలో	రూ. 4.80—5.40
మినుములు క్వింటాలు	రూ. 280—300
మినప్పప్పు 90 కె.జి.	రూ. 340—375
చిల్లరధర కిలో	రూ. 3.80—4.20
పెసలు క్వింటాలు	రూ. 375—400
పెసరపప్పు 90 కె.జి.	రూ. 425—460
చిల్లరధర కిలో	రూ. 5.25—5.50
మిరపకాయలు క్వింటాలు :	
కొత్తవి	రూ. 800—850
పాతవి	
కొత్తవి	రూ. 750—850
చిల్లరధర కె.జి.	రూ. 9.00—9.50
ధనియాలు (గుంటూరు) క్వింటాలు	750—800
గుంటకలు	రూ. 730—750
చిల్లరధర కిలో	రూ. 8.00—9.00
నెల్లూరి క్వింటాలు నైజాం పెద్దవి	రూ. 330—340
చిన్నవి	రు. 290—300
చిల్లరధర కిలో	రు. 3.50—4.00
వింతపండు క్వింటాలు	
1980 ప్రత్యేక శ్రేష్ఠం	రు. 680—690
1వ రకం	రూ. 650—660
2వ రకం	రూ. 620—650
చవక రకం	రు. 500—550
1981 ప్రత్యేక శ్రేష్ఠం	రూ. 700—750
1వ రకం	రూ. 650—680
2వ రకం	రూ. 600—630
చౌక రకం	రూ. 500—550
చిల్లరధర కె.జి.	రూ. 6.00—9.00
బెల్లం క్వింటాలు స్పెషల్	రూ. 440—450
మొదటి రకం	రూ. 420—430
రెండవరకం	రూ. 400—410
చిల్లర ధర కె.జి.	రూ. 4.70—5.25
గోధుమరంగు చందాలు :	
మొదటిరకం క్వింటాలు	రు. 410—420
రెండవరకం	రూ. 390—400
కుంకుడు కాయలు క్వింటాలు	
కొత్తవి మొదటి రకం	రూ. 430—450
రెండవ రకం	రు. 400—420
చిల్లర కిలో	రూ. 5.00—5.50
నువ్వు	
పేలం క్వింటాలు	రూ. 475
ఈరోడ్	రూ. 350—360
చిల్లరధర కె.జి.	రూ. 6.50

రాష్ట్ర ప్రభుత్వానికి ప్రైవేటు ప్రాథమిక ఉపాధ్యాయుల విజ్ఞప్తి

విజయవాడ, మే 3 : రాష్ట్రమంతటా పెక్కుమంది ప్రాథమిక ఉపాధ్యాయ వృత్తిని నమ్ముకుని ప్రైవేటు పాఠశాలలు నడుపుకుంటూ జీవిక సాగిస్తున్నారని, ఈ విద్యా సంస్థలకు లైసెన్స్ ఇవ్వడానికి ప్రభుత్వం త్వరలో తీసుకురానున్న సమగ్ర విద్యా బిల్లులో ఏర్పాటు చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ పాఠశాలలకు లైసెన్స్ ఇవ్వడానికి ఇదివరలో ప్రభుత్వానికి పెక్కుమారులు విజ్ఞప్తి చేసుకున్నామని సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వై. లక్ష్మీనరసింహారావు విడోక ప్రకటనలో పేర్కొన్నారు.

నోటీసు / ప్రకటన

"బిబిఫిల్మ్స్" అనే పార్టనర్‌షిప్ పరంగా శ్రీ దొడ్డి శేషగిరిరావు మరియు శ్రీ పడాల సత్యనారాయణ (చిన్ని) పార్టనర్లుగా వుండియున్నారు. ఏ అప్పులయినా పడాల సత్యనారాయణ ఒక్కరే పరం తరపున చేసియున్న, చేసినవీ ఈ అప్పులు శ్రీ దొడ్డి శేషగిరిరావుగారికి ఎట్టి సంబంధము లుండవు. ఈ పరం తేది 1—10—1980 న డిబాల్వ్ చేయబడినది.

సరణ : నాగయ్య గటించిన త్యాగయ్య సినిమాకు డిస్ట్రిబ్యూటింగు రైట్సు శ్రీ వి. దామోదరరావుని 'ఆంధ్ర'కు బదులు 'వరల్డ్'యని పొరపాటు పడినది. ఆంధ్రాకు మాత్రమని గమనించ గోరుతాము. వరల్డ్ థియేటర్ రైట్సుయున్నూ, ఆంధ్రా తప్ప డిస్ట్రిబ్యూటింగు రైట్సుసూ ఈ క్రింది వారు కలిగియున్నారు.

ఇట్లు,
దొడ్డి శేషగిరి రావు,
రాజమండ్రి, తూ. గో. జిల్లా
తేది 1—5—81

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

సూపరింటెండింగ్ ఇంజనీర్ (జనరల్) కార్యాలయము,
చుడిబజార్, హైదరాబాద్.

టెండరు నోటీసు

No. 3/SE/G/MCH/81—82 తేదీ: 27—4—1981

ఈ క్రింది పనులు చేయుటకై సీలు చేసిన టెండర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్ (జనరల్) చే ఎం. సి. హెచ్. ఆఫీసు, చుడిబజార్, హైదరాబాదులో గల మా కార్యాలయంలో తే. 30.5.1981 మ. 3 గం. వరకు అందుకొనబడి, అదేరోజు సా. 4 గంటకు తెరువబడును.

2. టెండరు షెడ్యూలు ఖరీదు వాపసు చేయబడదు. మరియు ఏదేని ఇతర పనులకు సర్దుబాటు చేయబడదు.

3. ఏ కారణములను తెలుపకుండానే ఏదేని లేక అన్ని టెండర్లను రద్దుచేయు లభికాలు. ఈ క్రింది సంప్రదించగలవారికి గలదు.

లక్షత - III మరియు అన్నీ లభగలి.

టెండర్లకై దరఖాస్తుల చేరుటకు ఆఖరు తేది—19.5.1981

షెడ్యూళ్ళు లభించు తేది—22.5.1981 నుండి 26.5.1981 వరకు

ఇతర వివరాలు సూపరింటెండింగ్ ఇంజనీర్ (జనరల్) కార్యాలయము, ఎం.సి.హెచ్. నుండి పొందవచ్చును. ప్రతి పాటు టెండరుతో తెల్పు ధరలకు పైమ్ము స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ నుండి బ్రాంచిలో ఎం.సి.హెచ్. ట్రెజరీలో చలాను ద్వారా జమచేసిన రసీదు అందజేయవలెను. ఇవేకాక టెండర్ షెడ్యూల్ ఖరీదుకు సంబంధించి చలాన్ యొక్క మూడవ కాపీని మాత్రమే షెడ్యూళ్ళు సర్దుబాటుకొరకు పంపగలరు. ఖరీదు తోడనే చలాను తోపాటు చలాను ప్రతి కాపీతో జత చేయగలరు. లేనిచో టెండర్లు ఎంపికలో షెడ్యూళ్ళు సర్దుబాటు చేయబడవు.

పనుల నెం	పనిపేరు	ధరావరు సొమ్ము	టెండరు డాక్యుమెంట్లు ఖరీదు	పని పూర్తికి గడువు
1	వార్డు నెం 20 లో కిల్వల్‌వద్ద కమ్యూనిటి హాల్ నిర్మాణం	రు. 10,000	రు. 43	6 నెలలు
2.	సీతాఫల్‌మండి లోక్ వద్ద పోలీస్ స్టేషన్ మండి సీతాఫల్‌మండి చౌరస్తా వరకు ఇరుకు ప్రాంతాలను వెడల్పు చయుట	8,250	43	4 నెలలు
3	వార్డు నెం 3 లో చాదర్‌ఘాట్ బ్రిడ్జినుండి రామకృష్ణ హోటల్ వరకు రోడ్డు వెడల్పు చేయుట	5,720	43	డిటో

(సం) సూపరింటెండింగ్ ఇంజనీర్ (జనరల్)
ఎం. సి. హెచ్.

DIPR No 1028/C3/Advt II-8

భారత ప్రభుత్వము

జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ & రిసర్చ్

పాండిచ్చేరి - 605006.

(డైరక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్)

ఎం.బి.బి.ఎస్. కోర్సులో ప్రవేశమునకు ప్రకటన

ఈ ఇన్‌స్టిట్యూట్ యొక్క మొదట ఎం బి బి యస్. కోర్సులో ప్రవేశమునకు భారత పౌరులనుండి నిర్ణీత పారములో దరఖాస్తులు కొరబడుచున్నవి. ఈ నిర్ణీత పారములకు రు 2—ను ఇన్స్టిట్యూట్ ఆవరణలోని సేల్స్ కౌంటర్లలో నగదుగా చెల్లించి గాని లేదా వ ఎం.మార్డర్లు ద్వారా ఎంబగాని డైరక్టర్, జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ రిసర్చ్ (JIPMER), పాండిచ్చేరి—605006 నందు పొందవచ్చును (పోస్టేజీతో సహా ఖరీదు క్రింద పోస్టల్ ఆర్డర్లు, చెక్కులు వగైరా లంగీకరించబడవు. దరఖాస్తుదారులు ప్రాస్పెక్టసు మరియు దరఖాస్తు ఫారములను కేవలం పోస్టల్ ఆర్డర్లు ఎంబగాని పంపి పొందగలరు. ఇవేకాక ఇతర వివరాలు సూపరింటెండింగ్ ఇంజనీర్ (జనరల్) కార్యాలయము, ఎం.సి.హెచ్. నుండి పొందవచ్చును. ప్రతి పాటు టెండరుతో తెల్పు సరి ధరలకు పైమ్ము స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ నుండి బ్రాంచిలో ఎం.సి.హెచ్. ట్రెజరీలో చలాను ద్వారా జమచేసిన రసీదు అందజేయవలెను. ఇవేకాక టెండర్ షెడ్యూల్ ఖరీదుకు సంబంధించి చలాన్ యొక్క మూడవ కాపీని మాత్రమే షెడ్యూళ్ళు సర్దుబాటుకొరకు పంపగలరు. ఖరీదు తోడనే చలాను తోపాటు చలాను ప్రతి కాపీతో జత చేయగలరు. లేనిచో టెండర్లు ఎంపికలో షెడ్యూళ్ళు సర్దుబాటు చేయబడవు.

1. 10+2+3 పాటర్న్ ఆఫ్ స్టడీస్ క్రింద హయ్యర్ సెకండరీ పరీక్షను పాసైన, రెండు సైన్సు సబ్జెక్టులు సెక్షన్—III (మెడికల్ గ్రూపు) క్రింద న్యూనపరిధి సైన్సు బయోలజీ సబ్జెక్టులలో చదివినవారై ఉండవలెను. లేదా ఎం. బి. బి. ఎస్. (4½ సం.) కోర్సులో ప్రవేశమునకై యూనివర్శిటీ ఆఫ్ మద్రాసుచే గుర్తింపబడిన ఏదేని ఇతర పరీక్షలో సైన్సు సబ్జెక్టులు (మెడికల్ గ్రూపు) మరియు ఇంగ్లీషు ఇవి రెండు కలిపి ఇంటర్‌లో మొత్తం మార్కులలో సగానికి 50% కు లగ్గకుండా మార్కులు పొందియుండవలెను. షెడ్యూల్డ్ కులం మరియు షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు మార్కుల శాతం 40% కు లక్కున్న పొందదగును.

2. ఎయిమ్స్ ప్రవేశమునకై అభ్యర్థులు 1981 డిసెంబరు 31 నాటికి 17 ఏండ్లు వయస్సు పూర్తియై వుండవలెను. అనగా నీరు 1—1—1965 కు పిమ్మట పుట్టియుండరాదు.

ప్రభుత్వానికి ప్రతిపాదించబడిన వారి కొరకు రిజర్వ్ చేయబడిన సీట్లు భారత ప్రభుత్వమునే భర్తీ చేయబడును. మరియు వారి నియామకం విషయంలో ఈ ఇన్‌స్టిట్యూట్‌కు ఎట్టి సంబంధం లేదు. విదేశీ పౌరులు మరియు ఇతరులు డిప్లొమాటిక్ రీతులలో భారత ప్రభుత్వమునకు సరాసరి దరఖాస్తు చేయవలెను.

ఈ ఇన్‌స్టిట్యూట్ యొక్క ఎం. బి. బి. యస్. కోర్సులో ప్రవేశం కేవలం ఎంట్రెన్సు పరీక్షలో పొందిన మెరిట్‌పై ఆధారపడి జరుపబడును. ఎంట్రెన్సు పరీక్ష 1981 జూన్ 14 వ తేదీ నాడు కేంద్రాలలో అంగా పెండిచ్చేరి, న్యూఢిల్లీ, కలకత్తా, హైదరాబాదు మరియు లక్నోలలో జరుగును. ఎంట్రెన్సు పరీక్ష పార్టి పులో చాయిస్ క్వెస్టన్ పత్రాలతో కూడి వుండును.

ప్రాస్పెక్టసులో నిర్దేశించిన అర్హతలు గల్గి వుండని దరఖాస్తులు మరియు 1981 మే 30 వ తేదీ సా. 4.30 గం. పిదప చేరిన దరఖాస్తులు ఖచ్చితంగా తిరస్కరించబడును.

ఇతర వివరాలకు ప్రాస్పెక్టసు చూడవలెను. ఏవిధమైన ఎంక్వైరీలు పరిగణించబడవు.

davp 554(8)81

పోయినది

లైఫ్‌ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డివిజనల్ ఆఫీసు: మచిలీపట్నం-521001

శ్రీ గ్రంధి వేంకటేశ్వర్లు, తెనాలి గారి జీవితముపై లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషను ఆఫ్ ఇండియా వారిచే జారీ చేయబడిన పాలసీ నెం.36422867, 36582012 పోయినట్లు నోటీసు వచ్చినది. ఈ రోజునుండి ఒక నెల రోజులలోగా మాకు ఎట్టి ఆక్షేపణలు రానిచో డూప్లికేటు పాలసీ జారీచేయబడును..

మచిలీపట్నం, 28.4.81 పి. సుబ్రహ్మణ్యం. సీనియర్ డివిజనల్ మేనేజరు.

భూములు అమ్మకము

కడపజిల్లా, టవున్ పెద్ద బస్తీ ఏరియాలో వెనియున్న (రికార్డు ఆఫ్ సందిగ్ధము) తాలూకా ఈ దిగువ తెలుపబడిన భూములను కడపజిల్లా దేవాదాయ ధర్మాదాయ సహాయ కమిషనరుగారి సమక్షమున దేవుని కడపలో చేయబడియున్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో 10.5.1981 వ తేదీ ఉదయం 10 గం. ల నుండి బహిరంగ వేలంలో అమ్మబడును. వేలంలో పాల్గొనదలచిన వారు తమ పేరున కమిషనరుచే జారీ చేయబడిన 1000 లు రూపాయల చెల్లింపు పాటలో పాల్గొనగలరు. మిగిలిన వారు ధర్మకర్త గారితో సంప్రదించవలసినది.

భూములున్న గ్రామం పేరు	సర్వే నెం.	విస్తీర్ణం మీటరు
ఉక్కాయపల్లె గ్రామం	512/1	ఎ1.96 తరి
కడప తాలూకా (బిల్లా)	512/2	ఎ1.45 "
	511/2	ఎ1.65 "
	655/2	ఎ1.04 "
	592	ఎ0.61 "

ఇట్లు
శ్రీ వి. గురుమూర్తి
వేద పారంపర్యపు ధర్మకర్త
పేరిరు భజన మందిరము,
పెద్ద బస్తీ. కడప

కావలెను

రిటైర్డు బి.ఇడి., బి.ఇడి.,లు, పోస్టు గ్రాడ్యుయేట్‌లు,తెలుగు, హిందీ పండితులు రేపు తరగతి వరకు (టయుటరింగ్ కాని వారైనను బోధన అనుభవముగల వారు [స్త్రీలకు ప్రాధాన్యత] ఏ.ఇ.టి.లు కావలెను. విశ్వజ్ఞాన విద్యానికేతన్, గుడివాడ ఎ21301.

డైరెక్టరేట్ ఆఫ్ ప్లాంట్ ప్రొటెక్షన్, క్వారంటైన్ & సోరేజి

ఎస్.పి.కె. IV, హైదరాబాద్ (హర్యానా)

ఫైర్ ఫైటింగ్ పరికరముల సేకరణకై పేరు చేసిన కొటేషన్లు కావలెను

"Quotations for equipment for Central Plant Protection Training Institute, Hyderabad due on 22-5-1981 at 3.00 P.M"

అని వారుబడి ఈ డైరెక్టరేట్ యొక్క డిప్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ అయిన శ్రీ భగవాన్‌సింగ్ చేత ది. 22.5.1981 మ. 2—30 గం. లకు చేయబడును. పంపబడిన కొటేషన్లను డిప్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ యొక్క రూం దగ్గర్లో ఏ రోజైనా పని వుండి వచ్చిన కొటేషన్ల పెట్టెలో వేయగలరు. నియమ నిబంధనలు కాపీ సరియు శ్రీ ఒక్క రూం యొక్క స్పెసిఫికేషన్లు 21.5.1981 నుండి పొందవచ్చును. కొటేషన్లు 22.5.81 న మ. 3 గం. కు టెండర్ బాక్స్‌లో తెరువబడును. కొటేషన్లు లేదా వారి ప్రతినిధులు నిర్ణీత తేది మ

82'లో కాదు. 83 లోనే అసెంబ్లీ ఎన్నికలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

రామాయంపేట (మెదక్ జిల్లా), మే 4: రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు 1983వ సంవత్సరారంభంలో జరుగుతాయని ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య చెప్పారు.

శాసనసభ ఎన్నికలు 1982 లో జరుగుతాయని కొని పత్రికలలో వచ్చిన వార్తలను ఆయన ఖండిస్తూ, ఆ ఎన్నికలు 1983 వ సంవత్సరం జనవరి లేదా ఫిబ్రవరి మాసాలలో జరుగుతాయన్నారు.

రాష్ట్రంలో గ్రామపంచాయితీలకుఎన్నికలు జరుపుతామంటే చాలా మంది నమ్మడం లేదు. ముఖ్యమంత్రి అంటూ, స్థానిక సంస్థలకు ఎన్నికలు తప్పక జరిపి తీరుతామని, అభివృద్ధి కార్యక్రమాల బాధ్యతను స్థానిక సంస్థలకు అప్పగించాలనేదే తమ ఉద్దేశ్యమని అన్నారు.

రామాయంపేటలో రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ బస్ స్టేషన్‌కు ముఖ్యమంత్రి ఆదివారం ప్రారంభోత్సవంచేసి అక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. అంతకు ముందు రామాయంపేట సమితి సంఘ సంఘ సమావేశంలో కూడా ఆయన మాట్లాడారు.

ఆదిలాబాదు జిల్లా ఇందర వెల్లి గ్రామం, మెదక్‌జిల్లా ఆరిపూర్‌లో జరిగిన సంఘటనలను ఆయన ప్రస్తావిస్తూ, భూమి తగాదాలు ఏర్పడినప్పుడు పంచాయితీ స్థాయిలోనే పరిష్కరించుకోవడం మంచిదని ఆయన అభిప్రాయ పడ్డారు. ఇటువంటి తగాదాలు కోర్టుల వరకు పోకుండా పంచాయితీ అధ్యక్షులే పరిష్కరించడానికి అనుగుణంగా వారికి అధికారాలు ఇవ్వాలని కొంటున్నామని, అవసరమైతే ఇందుకు చట్టంలో సవరణలు చేయగలమని ఆయన సెలవిచ్చారు.

మెదక్ బి. డి. వో. అనుకొన్నంతగా పని చేయడం లేదని, ఈ విధానం చాలా రోజులు నడవదని ముఖ్యమంత్రి అన్నారు. అధికారులు తరచుగా సెలవులు పెట్టడమనేది మామూలుగా మంచిది కాదని, తాము ఎంత మొత్తానో అంత గట్టివాడినేఅంటూ, అధికారులు బాగా పని చెయ్యాలనీ, పని చెయ్యకపోతే కాలువ నుంచి వెళ్లిపోవాలని ముఖ్యమంత్రి ఖరాఖండీగా చెప్పారు.

గత అయిదారు నెలలుగా తమప్రభుత్వం రైతులకు రు. 90 కోట్ల మేరకు రాయితీలు ఇచ్చిందనీ, కరువుకు గురైన ప్రాంతాలలో నివారణ కార్యక్రమాలు చేపట్టిందనీ, గతంలో రు. 210 కోట్లు ఉన్న ప్రభుత్వ ఆదాయం ఇప్పుడు ఇంకా రు. 60 కోట్లు పెరిగిందని ఆయన చెప్పారు. ప్రభుత్వ ఆదాయం పెంచేందుకు అందరూ కృషి చేయాలని ఆయన చెబుతూ, ఆదాయం పెరిగితే ప్రజలకు ఎన్ని రాయితీలు ఇవ్వవచ్చో అన్నీ ఇవ్వాలని కొంటున్నామన్నారు.

అన్ని పంచదార కర్మాగారాలలో అనధికారులను నియమించాలను కొంటున్నామని ఆయన చెప్పారు. అప్పుడు అధికారులు, అనధికారుల మధ్య సమన్వయం ఏర్పడగల దన్నారు.

రాష్ట్రంలో మెరుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల స్థాపనకు ధనిక వర్గాల వారు ముందుకు రావాలని, అప్పుడే అన్ని వర్గాల వారికి ఉపాధి అవకాశాలు లభించగలవని ముఖ్యమంత్రి లభిప్రాయపడ్డారు.

నీటి అవ్యయాను దృష్టితో ఉంచుకొని, రైతులకు ఏ పంట లాభదాయకమో ఆయా పంటలు వెయ్యాలని ఆయన కోరారు.

విదేశాలలో ధాన్యం నుండి వంట నూనెలు తీస్తున్నారని ఆయన అంటూ, రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ బాగారెడ్డి త్వరలో అమెరికా వెళ్ళనున్నారని చెప్పారు. బస్సీస్‌కు కూడా కొందరిని పంపాలను కొంటున్నామని ఆయన చెప్పారు.

ప్రభుత్వం నిర్వహించవలసిన కొన్ని సామాజిక బాధ్యతలను రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ నిర్వహిస్తున్న మాట వాస్తవమని ఆయన అంగీకరిస్తూ, సంస్థకు ప్రభుత్వం సహాయం చేయాలనుకొంటోందని చెప్పారు. అందుకు ముందుఆర్.టి.సి. అధ్యక్షులు శ్రీ ఎస్. శ్రీనివాసులు రెడ్డి సంస్థ బ్రతకాలంటే ప్రభుత్వం రు. 24 కోట్లు లర్థిక సహాయం చేయాలని కోరారు.

హైదరాబాదులో ఇటీవల ఒకగూండాల బృందం జరిపిన దోపిడీలు హోంమంత్రి ప్రేరణంతో జరిగినట్లు, పత్రికలలో వార్తలు వచ్చాయనీ, ఇది దురదృష్టకరమని ముఖ్యమంత్రి అన్నారు. పత్రికల వారు తమ ఇష్టం వచ్చినట్లు వ్రాస్తున్నారనీ, 82 లో శాసనసభ ఎన్నికలు జరుగుతాయని కూడా వ్రాశారని ఆయనఅంటూ, 1983 జనవరి, ఫిబ్రవరి మాసాలలో ఎన్నికలు జరుగుతాయన్నారు.

రోజూ పత్రికలలో వ్రాసిందిచూపిస్తూ ఎందరో తమ వద్దకు వస్తూ, మిరణాలు అడుగుతున్నారనీ, చూర్లలో వచ్చేది బ్రహ్మరాతగాదనీ, వారికి ఏరాత ఉంటే ఆ రాత వ్రాస్తూ ఉంటారని తాము చెబుతామని ముఖ్యమంత్రి అన్నారు.

మెదక్‌జిల్లాలో ఇళ్ళస్థలాల పంపిణీ కార్యక్రమం వీలైనంత త్వరగా పూర్తి కాగలదన్న ఆశాభావాన్ని శ్రీ అంజయ్య వ్యక్తపరిచారు.

(2వ పేజీ చూడుడు)

ముఖ్యమంత్రి రాజీనామాకు డిమాండ్

(1 వ పేజీ తరువాయి)

అనారు.

శాంతి భద్రతల పరిరక్షణ, ముఖ్యమంత్రి బాధ్యత ఇమిడున ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని శ్రీ జూపూడి యజ్ఞనారాయణ (భ. జ.) డిమాండ్ చేశారు. శ్రీ పవిత్రన్ గూండాలతో భూమి ఆక్రమణ దారులతో పరికరూడని ఆరోపించారు. ఇంతటితో నగరంలో గూండాగిరీ ఆగబోదని అన్నారు.

మీసా కింద తమను నిర్బంధించినపుడు తమకూతురు పెళ్ళికి హాజరు కావడానికి కూడా తనకు అనుమతి యివ్వలేదని, ఇపుడు జాతీయ భద్రతా చట్టం క్రిందఅరెస్టయిన వారు ప్రకటనలు చేయడానికి కూడా అనుమతిస్తున్నారని ఆశ్చర్యం ప్రకటించారు.

రాష్ట్రంలో అరాచకం ప్రబలుతున్నదని, శ్రీ మోటూరు హనుమంతరావు (మా) ఆందోళన ప్రకటించారు. న్యాయ విచారణ జరపాలని, అప్పటి వరకు డి. జి. పి.ని, మాజీ పోలీస్ కమీషనర్‌ను సస్పెండ్ చేయాలని సూచించారు.

గూండాలతో మంత్రికి సంబంధం లేదని గూండా నాయకుని మంచి ప్రకటన తీసుకున్నారని, హోంమంత్రికి గూండా యోగ్యతా పత్రం ఇవ్వడం తనకు తల వంపులుగా వుందని శ్రీ ఎం. మాధవరావు (లో) అన్నారు.

పోలీసు అధికారులను నియంత్రణలో వుంచలేని ముఖ్యమంత్రి, హోంమంత్రికి, అధికారులలో కొసాగే హక్కు లేదని శ్రీ రొండా నారప రెడ్డి (అర్స్‌కాంగ్రెస్) అన్నారు.

మాజీ పోలీస్ కమీషనర్ శ్రీ పవిత్రన్‌ను గూండా వ్యతిరేకచట్టం క్రింద అరెస్టు చేయాలని, శ్రీ పంచ జ్యం, (ఇ. కాం.) అన్నారు. ఒక పోలీస్ అధికారి తాగిన మైకంలో పనిపాలయానికి వచ్చి ఒక మంత్రితో అసభ్యంగా ప్రవర్తించాడని చెప్పారు. పోలీసుల వల్లనే రసీజాబీ, వకీలాబీల కేసులలో నిజం బయట పడలేదని ఆరోపించారు.

శ్రీ పవిత్రన్‌పై విచారణ జరిపి, సస్పెండ్ చేసి, శిక్షించకపోతే ప్రజలకు నమ్మకం పోతుందని శ్రీ పంచజ్యం చెప్పారు.

అధికార పక్ష సభ్యుడు శ్రీ వి.హనుమంతరావు కూడా ఇదే దోరణిలో ప్రసంగిస్తూ, ఏదో భూమి తగాదా కారణంగా హోంమంత్రికి, శ్రీ పవిత్రన్‌కూ మధ్య విభేదాలు వచ్చాయని, చెప్పారు. ఈసంఘటనపై రకరకాల ప్రకటనలతో ప్రజలను గందరగోళపరుస్తున్నారని అన్నారు.

శ్రీ పవిత్రన్ ఒత్తిడివల్ల మంత్రికి తనకు సంబంధం వుందని గూండాలు ప్రకటన చేస్తే, దానిపై మంత్రి సలుగురు పోలీసు అధికారులు సంతకం ఎందుకు చేశారని ఆయన అడిగారు.

శాంతిభద్రతల పరిస్థితి క్షీణించిందనే డి. జి. పి. ప్రకటన వస్తూనే, ఇన్ని రోజులుగా క్షీణిస్తుంటే డి. జి. పి. ఏం చేశారని శ్రీ హన్మంతరావు ప్రశ్నించారు. శ్రీ పవిత్రన్‌ను, డి. జి. పి. త్రినారాయణరావును కూడా సస్పెండ్ చేయాలని అన్నారు.

నగరంలో గూండాయిజానికి, హోంమంత్రికి సంబంధంలేదని, హోంమంత్రి నిజాయితీ రుడని శ్రీ అబూయూసన్, శ్రీ అల్లాని బాబినీడు (ఇం. కాం.) ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య ఈ వర్షలో కల్పించుకొని, శ్రీ విత్రన్ పదవీ కాలం ముగిసినందువల్ల, ఆతనికి మరో మంచి పదవి ఇవ్వడంకోసమే సెలవు తీసుకోవలసిందిగా అతన్ని కోరామని బదులు చెప్పారు. స్వప్రయోజనాలు పెంచుకోకుండా, ముందేళ్లలోగా ఉద్యోగాలను బదిలీచేయడం అవసరమని అన్నారు.

శ్రీ పవిత్రన్ తన పదవి కాలంలో చక్కటి సేవ చేశాడని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

గూండాయిజం వెనుక ఏ రాజకీయం వున్నదీ కోర్టులో తేలుతుందని అన్నారు. గూండాలు చాలా విధ్వంసం చేశారని, వారిపై కేసు పెట్టినప్పుడు, వాస్తవాలు బయటికి వస్తాయని అన్నారు.

హోంమంత్రిపై శ్రీ పవిత్రన్ ఆరోపణలతో పత్రికా ప్రకటన చేశాడనే విమర్శ వస్తూనే, ఆ ప్రకటన శ్రీ పవిత్రన్ చేశాడో లేదో నిర్ధారణ చేసుకోవలసి వుందని చెప్పారు. పత్రికలలో వచ్చిన ప్రతిదీ వేదం కాదని అన్నారు.

గూండాలపై చర్య తీసుకుంటామని ముఖ్యమంత్రి చెబుతుండగా, ఆరోపణలు హోంమంత్రిపై డి. జి. పి., మాజీ కమిషనర్‌లపై వున్నాయని, వారి వ్యవహారంపై విచారణ జరపాలని శ్రీ వి. రామారావు, శ్రీ మోటూరు హనుమంతరావు అన్నారు.

గూండాయిజానికి బాధ్యులైనవారిని శిక్షించాలని శ్రీమతి సంయుక్త బుల్లయ్య కోరారు. ఈ గూండా చర్యలు ప్రభుత్వానికి అప్రతిష్ట తెచ్చేవిధంగా వున్నాయని శ్రీ ఎన్. శ్రీరామమూర్తి అన్నారు.

(ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి, హోంమంత్రిపై కక్ష సాధించడానికి ఒక అదృశ్య హస్తం సచివాలయంలో భగంగానే ఈ గూండాయిజం, తదుపరి పరిస్థితులు సృష్టించారని శ్రీ బోయిభీమన్న అనుమానం వెల్లడించారు.

నగరంలో గూండాలకు హోంమంత్రి రక్షణ ఇస్తున్నాడనే ఆరోపణలపై ఈనెల అరవ తేదీన సభలో 311 వ నిబంధన కింద ప్రస్తావనకు అనుమతిస్తానని, ఆ రోజు విగతా విషయాలు చర్చించవచ్చని సభాధ్యక్షుడు శ్రీ ముఖర్జీ చెప్పారు. ఈ విషయంపై చర్చకు ప్రతిపక్షసభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానం నోటీసును ఆయన తిరస్కరించారు. దీనికి వాయిదా తీర్మానం అవసరం లేదని, ఇతర నిబంధనల కింద చర్చించవచ్చని ఆయన తమ నిర్ణయం తెలిపారు.

రాష్ట్రాలకు కేంద్రం హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 4:

వాగ్దానం చేసిన మేరకు వనరుల సమీకరణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైతే ఆరవ ప్రణాళికలో రాష్ట్రాల కేటాయింపులు తగ్గించవలసి రావచ్చునని ప్రణాళికమంత్రి శ్రీ తివారి తమ మంత్రిత్వశాఖ పార్లమెంటరీ సంప్రతింపుల సంఘం సమావేశంలో సూచించారు.

81—82 సం. వార్షిక ప్రణాళికపై ప్రణాళికా సంఘంతో చర్చలు జరిపినపుడు రాష్ట్ర ముఖ్యమంత్రులు అదనపు వనరుల సమీకరణకు వాగ్దానం చేశారు. సెప్టెంబరులోనో, నీలంటే ఇంకా ముందుగానో ఈ అంశంపై తిరిగి సవివరంగా ప్రణాళికా సంఘం చర్చలు జరుపుతుంది.

ప్రణాళిక అమలు తీరు పర్యవేక్షణకు ప్రణాళిక సంఘం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రణాళిక అమలుకు తీసుకోవలసిన చర్యలు నిర్ణయించడానికి కృషి జరుగుతున్నదని శ్రీతివారి చెప్పారు.

వచ్చేనెలలో కేంద్ర మంత్రిత్వశాఖలతో, రాష్ట్రాలతో ప్రణాళికా అమలు ప్రగతిపై చర్చలు జరుగుతాయని ఆయన తెలిపారు.

22 రంగాలలో జరిగిన ప్రగతిపై ఒక త్రైమాసిక నివేదిక సిద్ధంచేస్తున్నామని కూడా ఆయన చెప్పారు. ప్రతి మూడు నెలల కొకసారి కేంద్ర మంత్రివర్గానికి ప్రణాళిక ప్రగతిపై నివేదిక సమర్పించాలని నిర్ణయించినట్టు శ్రీతివారి వెల్లడించారు.

వివిధ మంత్రిత్వశాఖలు తమ అధినంలోని రంగాలలో ప్రణాళికా ప్రగతిని పర్యవేక్షిస్తాయని, ఏవైనా ఆటంకాలు ఏర్పడినపుడు వాటిని లోగించడానికి వివిధ మంత్రిత్వశాఖల సహాయం అవసరమయితే సందర్భాలలో ప్రణాళిక సంఘం జోక్యం చేసుకుంటుందని శ్రీతివారి తెలిపారు.

కట్నం తేలేక ప్రాణం తీసుకున్న అభాగ్యురాలు

ఖైర్‌తల్, మే 4

కైర్‌తల్ జిల్లా గోవిందఘర్‌లో మీరా (20) అనే వివాహిత యువతి వరకట్నం ఏకారణానికి బలి అయిన ఉదంతం తెలిసింది.

ఇక్కడకు సమీపంలోని హామీర్‌పూరు గ్రామ నివాసి మీరా వివాహం 1979 అక్టోబరులో గోవిందఘర్ నివాసి పృథీతో జరిగింది. వివాహం తర్వాత మీరా నాలుగుసార్లు అత్తగారింటికి వెళ్ళి వస్తటికీ వారు పెట్టే కష్టాలు భరించ లేక పుట్టింటికి తిరిగి వస్తుండేది.

ఏప్రిల్ 18వ తేదీన మీరా బావగారు హామీర్‌పూర్ వచ్చి ఆమె తండ్రిని, ఇతర కుటుంబ సభ్యులను మీరా ఈ వూరు వచ్చిందా అని అడగడంతో వారు ఖంగారు పడ్డారు. చివరకు ఆమె శవం గోవిందఘర్ దగ్గర ఒక బావిలో దొరికింది. ఆమె ఒంటి మీద గాయాలు ఉన్నాయి. అంత క్రితం ఒకటి రోజులుగా మీరాను ఆమె బావగారు తోడికోడలు, భర్త, డబ్బు తీసుకుని రమ్మని అమానుషంగా హింసించారని, తిండి పెట్టకుండా మాడ్చారని చుట్టుప్రక్కల వాళ్ళు భరించ లేక నన్ను చెప్పి చూసినా లాభం లేక పోయిందనీ, బయట మంట పెట్టి అందులోకి తోసి కొట్టగా ఆమె మరణించిందని చుట్టు ప్రక్కల వారు పోలీసులకు, తల్లి దండ్రులకు తెలియ జేశారు.

(హి. స.)

వెంకటస్వామిపై ఆరోపణల దర్యాప్తుకు నిరాకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 4:

పౌర సరఫరాశాఖ మంత్రి శ్రీ జి వెంకటస్వామి మిల్లర్లనుండి రు 20 లక్షల డబ్బులు చేశారనే ఆరోపణపై సి బి ఐ దర్యాప్తు చేయించేప్రసక్తి లేదని ప్రభుత్వం, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీ ఇ అయ్యన్న రెడ్డి సోమవారం ఉదయం శాసనసభలో స్పష్టం చేశారు

శ్రీయుతులు ఎం. వెంకయ్యనాయుడు, (బి. జె. పి) ఎం కోంకర్ (ను. ఎ ఎం) ఎన్ నారాయణ(ఇండి) ప్రతిపాదించిన సవరణ తీర్మానంపై మంత్రి ఒక ప్రకటన చేస్తూ, శ్రీ వెంకటస్వామి పై లిఖిత పూర్వకమైన ఆరోపణలు వచ్చినా ప్రభుత్వానికి అందలేదని, ఆరోపణలను బలపరచే సాక్ష్యాధారాలు లేవని అన్నారు

ఒక దినపత్రికలో వచ్చిన ఆరోపణ సందర్భంగా, పౌర సరఫరా మంత్రి ప్రకటిస్తూ, ఎ బి ఐ లేదా ఎ ఎ టి దర్యాప్తునకు అంగీకరించారని శ్రీ అయ్యన్న రెడ్డి అన్నారు

నిర్దుష్టమైన ఆరోపణ వుంటేదర్యాప్తుకు ఎప్పుడనే అభిప్రాయంతో పౌర సరఫరా శాఖ మంత్రి మాట్లాడారనిని, అయితే ప్రభుత్వానికి ఇంతవరకు ఎటువంటి ఫిర్యాదులు అందలేదని, వదంతులు ఇతర రాష్ట్రాలవారిపై ధ్యాస లేని విధంచడం ద్వారా నిధులు సమీకరించారన్న విషయం రహస్యం కాదని శ్రీ వేంకాల్ అన్నారు. ఒక పత్రికలో వచ్చిన వార్త నిజం కానట్లయితే ఆ పత్రికపై పరువు నష్టం దావా ఎందుకు వేయ్యలేదని ఆయన ప్రశ్నించారు. శాసన సభలో చెప్పింది, పత్రికల్లో వచ్చింది, ప్రధమ సాక్ష్యాధారంగా పరిగణించాలని ఆయన కోరారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ధన్యం కొనుగలు చేసే వారిపై లేవి ఏపరిస్థితిలో విధించబడిందని శ్రీ వేంకాల్ అన్నారు.

పత్రికా వార్తలను ఇట్టి దర్యాప్తునకు ఉత్తర్వులు చేయడం ప్రారంభిస్తే ఇక అంతు వుండదని శ్రీ అయ్యన్న రెడ్డి పేర్కొన్నారు. వదంతులను ఇట్టి చర్యలు గైకొనజాలమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యన్న రెడ్డి, పోప్ సోమేతను ఇలా ప్రస్తావించారు "వదంతులు గాలిలా వ్యాపిస్తాయి. భీతావహాన్ని సృష్టించే కథ చెప్పాడానికంటె ముందు ఎవిపిస్తుంది. దానిని చెప్పేవారు చిలవలు పలవలు అల్లుతారు. విన్నవాళ్ళు మరింత అతిశయోక్తిగా పెంచుతారు. ప్రతి చెవికి అది వ్యాపిస్తుంది. ప్రతి నాలుకపైన అది పెరుగుతుంది."

బాలిక మానభంగం. సైనికుల దోపిడి

బండా, మే 4: బొంబాయి— హవురా జనతా ఎక్స్‌ప్రెస్ బండిలో చొరబడి కొందరు బందిపోటు దొంగలు ఒక బాలికను చెరచారు. మరో ఇద్దర్ని ఎత్తుకుపోయారు. 50 మందిని తీవ్రంగా గాయపరచారు.

మధ్య రైల్వే మార్కుండేస్టేషన్ వద్ద ఈ అఘాయిత్యం జరిగింది. 36 మంది బం పోటు దొంగలు బందోబస్తుగా ఆయుధాలు ధరించి ప్రయాణికుల మీద విరుచుకుపడ్డారు. భయపడిన వారు వెంటనే ఇచ్చారు. వీరత్వం ప్రదర్శించినవారు నాలుగు తగిలాక ఇచ్చారు. మొత్తం వందమంది ప్రయాణికులను వీరు దోచుకున్నారు. విశేషం ఏమిటంటే దోచుకోబడిన వారంతా సైనికులు వాలాయుధి వున్నారు.

ఈ రైల్లో ప్రయాణంచేస్తున్న ఒక సైనికాధికారి పరిపోతున్న ఒక బందిపోటును పట్టుకుని కట్టివేశారు. మిగిలిన బందిపోట్లు రైలు పెట్టెలపై రాళ్లు రువ్వారు.

ఈ సంఘటన గురించి తెలియగానే పెద్ద పోలీసు బలగం అక్కడికి పరుగున వచ్చింది. అయితే తొమ్మిదిమంది దొరికారు. పోలీసులు వీరి నుండి కొల్లగొట్టిన ఆస్తిని, ఆయుధాలను పందుగుండు పిస్తోళ్లని స్వాధీనపరచుకున్నారు.

ఈ రైలు ప్రయాణికులనే రెండు రోజుల క్రితం కొందరు బందిపోట్లు జిల్వారా స్టేషన్ వద్ద దోచుకున్నారు.

బస్సులకు పెన్షన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

రామాయంపేట, (మెదక్‌జిల్లా)

మే 4: మెదక్ జిల్లాలో నడుస్తున్న ఆర్టీసీ బస్‌లు "పెన్షనర్లు" మాదిరిగా ఉన్నాయని రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎం. బాగారెడ్డి అభివర్ణించారు.

రామాయంపేటలో కొత్త బస్ స్టేషన్‌కు ఆదివారం ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీ బాగారెడ్డి మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో చాలా పాత బడిన బస్‌లు తిరుగుతున్నాయంటూ, పై విధంగా అన్నారు. అన్ని జిల్లాలలో తిరితే బస్‌ల కంటె ఈ జిల్లాలో మంచి బస్‌లు వేయక పోయినా, ఇతర జిల్లాలలో తిరిగే బస్‌ల మాదిరి బస్‌లను నడపాలన్నారు.

అనంతరం రోడ్ రవాణా సంస్థ అధ్యక్షులు శ్రీ ఎస్. శ్రీనివాసులు రెడ్డి మంత్రి చెప్పినది యథార్థ విషయమని అంగీకరించారు. బస్‌ల మార్గసూచీలో ఆగిపోతున్నాయనీ, అంటే ఇబువంటి పాత బస్‌లు మెదక్‌జిల్లాకే పరిమితం కాదనిఅన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లోగా రాష్ట్ర వ్యాపితంగా 1800 కొత్త బస్‌లను పాలనల స్థానే వేయాలనుకొంటున్నామన్నారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:—ఎర్రమల్లెలు—సుందర్శన్ 70 మీరా, శోభన, అంజలి. హృదయమున్న మనిషి—విజాతి. త్యాగయ్య—సంధ్య 35. దీపారాధన—బసంత్‌పరడైజ్.శ్రీదేవి.పులిబిడ్డ—శాంతి,రాజేశ్వర్.చుట్టాలబ్బాయి జాగ్రత్త—శేషమహల్. సర్దార్‌పాపారాయుడు—సాగర్ వూరికి మొనగాడు — సత్య. అభిమానులు—తారకరామా. గురుశిష్యులు—ప్రభాత్ 35. రహస్య గూఢచారి — బాలాజీ. ఇల్లాలు — వెంకటేశ్, అజంతా. ప్రేమాభిషేకం — సుందర్శన్ 35, తిరుగులేని మనిషి—శారద. ప్రేమసంగీతాలు—జగత్, పండంటి జీవితం —పైలట్ . స్వామి అయ్యప్ప—అమర్.

హిందీ —మంగళ సూత్ర—దిల్ షాద్ సుదా, గోకుల్. అబ్బల్లా—విక్రాంతి, స్కైలైన్, అంబ, సూరజ్, విమల్ ప్రశాంత్. సూలే—సంగం. ఇస్ సాక్ కా రాజజ—సర్తాజ్. చోరీ చోరీ—మిస్టర్వా. క్రాంతి—వెంకటు రమణ 70, నటరాజ. ఎన్ స్టార్—రామకృష్ణ 70. చౌత్వీకా చాంద్—ప్రకాష్. అమితాభ్—అర్జాన్. సురానా—ఆశా. భూస్—సుసా—శ్రీ రమణ 70. అడాకు—పర్‌హిన్ 70. ఏ కైసా సష్టిహై—రామకృష్ణ 35. షాన్—సంతోష్ 70. సజన్‌కి సహేలి—రాయల్. క్రోధి —సన్ను, పద్మావతి. , మహాబల్.తరానా—శాన్. గీత్‌గయా పత్థరోనే — మంజు. బులంది—జమ్మూ. ధువా — నవ్‌రంగ్, ఆనంద్. సాథి మేరీ సాథి—క్రిష్ణ. ఉజాలా —అత. సురక్షా—లవోక్. రాజా జాని—కల్పన. సా దిన్ సాన్ కా—జియా, కిస్మత్ —కమల్.

ఇంగ్లీషు —ది సెడ్యూసర్స్—ప్రభాత్ 70 ఫర్ ఎవర్ మైన్—సంధ్య 70. జాగ్వార్—శ్రీనివాస 35. ది మాన్ విత్ గోల్డెన్ గన్—సుభాష్. విలర్స్ ఆఫ్ ది డ్రాగన్—పిపోర్. నైట్స్ ఎ రఫుండ్ ది వరల్డ్—ఎల్లా. రస్ ఫర్ ది రోజెస్—స్కైలింగ్. ష్—టవోరి. ది ఏస్ సెంట్ హౌస్—సంగీత్. ట్రక్ జూన్ టిక్ త్రీ—మినీ సెలెక్. క్లియోపాత్రా—అమరావతి. కారీ ఆన్ డాక్టర్—లిబర్టీ. ది అవుట్ లా జోసీ వాల్స్—షణిన్ 35. బట్ మాసీ బోల్డ్ — సత్యం 70.

మలయాళం బిట్స్ అండ్ ది బ్యూటీస్ —డ్రీంలాండ్. సెప్పీ క్రేజీ స్వీట్ లేడీ—లైట్‌హౌస్.

ఉదయం సినిమాటి

తెలుగు: ప్రేమాభిషేకం—అంజలి. ప్రేమలేఖలు—శ్రీనివాస 35. నకిలీ మనిషి—సంధ్య 35, వనోహర్. సామ్మొకడిది సౌకాకిది—శాంతి. త్యాగయ్య—సంగం. నర్తనశాల—ప్రభాత్ 70. జగద్గురు ఆదిశంకరాచార్య—సుందర్శన్ 70, అజంతా. అలీబాబా 40దొంగలు—బసంత్.అర్జాంగ్—పరడైజ్. గలవాగమ్ము—బాలాజీ, రాజేశ్వర్. హృదయమున్న మనిషి—సంధ్య 70, పులిబిడ్డ—అశోకరాజ్యం—నటరాజ. కలసొచ్చిన అదృష్టం —వెంకటరమణ 70. పూలకి మొనగాడు —సుందర్శన్ 35. సిపాయి చిన్నయ్య—వెంకటేశ. పట్టువాసం—విక్రాంతి. ఇల్లే స్వర్గం—సుభాష్, అమరావతి. నాకూ స్వాతంత్ర్యం వచ్చింది—ప్రభాత్ 35. ప్రేమనాటకం—సర్తాజ్, రంగులరాట్నం—గోకుల్. కంచి కామాక్షి—మీరా. అవే కళ్లు — కమల్.

హిందీ రాజారాణి—బప్పుడీ. మాన్ అభిమాన్—నూరజ. హంకమ్—సన్ను35. డ్రగన్ ఏర్—ప్రశాంత్. దీవానా—దిల్ షాద్. అబ్దుల్లా—మంజు. ఇస్‌సాక్‌కారాజా సంతోష్. ఎన్ స్టోరి—సంగీత్. ఆనంద్—పద్మావతి. బాంబే 405 మైల్స్—నవరంగ్ లోక్‌పరలోక్—ఆలోక్, కాలాపత్థర్—ఫర్ హిమ్ 70మంగళసూత్ర—మంజు. బాబర్సా—ఆనంద్.

మళయాళం ఆడ్మిషనం—కిరోర్. సెప్పీ గేమ్స్—లిబర్టీ. ఇదా ఇమిదారె—షహీన్35.

ఇంగ్లీషు : డయమండ్స్—సంగీత్ 70.

బందిపోట్లచే 18 మంది హత్య

లక్నో, మే 4:

ఉత్తర ప్రదేశ్ ఎటాబ్లో జిల్లా గ్రామంలో బెస్ట్‌పా జరిగినలాంటి దారుణ సంఘటన జరిగింది. పోలి అనే ఒక పేరు మోసిన బందిపోటు ముఠా ఈ గ్రామంలో 11 మంది హరిజనులను దారుణంగా కాల్చి చంపింది.

ఈ ముఠా గ్రామంలోని 15 మంది హరిజనులను నిలబెట్టింది. మరణశిక్ష అనుభవించేవారిలాగా వారిపై రుపాకి గుళ్ళవర్షం కురిపించింది.

10 మంది హరిజనులు అక్కడిక్కడే మరణించారు. మరో వ్యక్తి గాయపడి ఆ తరువాత మరణించాడు. మిగిలిన నలుగురూ తీవ్రంగా గాయపడ్డారు.

ఈ దారుణ సంఘటన గత శనివారం నాడు జరిగింది. బందిపోటులకు విక్కిన పూల్ శ్రీ అనే వ్యక్తి వారి బందిఖానానుండి తప్పించుకొని బయటపడి ఆ తరువాత వారి రహస్య స్థావరాలను గురించిన సమాచారాన్ని పోలీసులకు అందచేసిందనీ, అందుకు ప్రతీకారంగా బందిపోటులు హరిజనవాడపై దాడి జరిపి, హత్యాకాండకు పూనుకున్నారనీ పోలీసు వర్గాల ద్వారా తెలియవచ్చింది.

గత శుక్రవారంనాడు ఆలిగ పోలీస్‌ఠాణా క్రింద గల రెండు గ్రామాలపై పోలీ, మహారియాల నాయకత్వాన గల రెండు బందిపోటు దొంగల ముఠాలు సమష్టిగా దాడులు జరిపి 4 గురిని హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నిహాలుందర్లూ పోలీసులకు సమాచారం అందచేస్తుండే వారని తెలియవచ్చింది.

ఇందరవెల్లి కాల్పులకూ కలెక్టర్ బదిలీకీ సంబంధం లేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 4:

ఇందరవెల్లిలో పోలీసు కాల్పులకు అదిలాబాద్ జిల్లా కలెక్టర్ బదిలీకి సంబంధం లేదని హోం మంత్రి శ్రీ కె. ప్రభాకర్‌రెడ్డి చెప్పారు.

హైదరాబాద్‌లో తన తండ్రి అనారోగ్యం నిమిత్తం ఇక్కడికి బదిలీ చేయాలని కాల్పులకు చాలాకాలం ముందే అతను కోరాడని, దాని మేరకు బదిలీ జరుగరుచున్నదని అన్నారు. రాజానరుకూలే ఆయన అదిలాబాద్‌లోనే వుండవచ్చని చెప్పారు.

చక్కెర ధరలు పెరుగుదల: మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 4 •

స్వేచ్ఛా మిల్ల నుండి చక్కెరలేనుకొని అమ్మడం కంటే, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ నుండి అక్రమంగా బయటకు వచ్చే చక్కెరను కొని అమ్మడమే టోకు వ్యాపారులకు ఎక్కువ లాభదాయకంగా వుందని, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ రావు బీరేంద్ర సింగ్ లోక్ సభలో చెప్పారు.

రాంచీలో చక్కెర కిలో రు. 40లకు అమ్ముతున్నారా? అని శ్రీరాం విలాస్ పాశ్వాన్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆధరకు అమ్ముతున్నారనడం సరికాదని, ఫాక్టరీలనుండి చక్కెర తీసుకొనిపోయి ఆ ప్రాంతానికి వస్తుల్ చేసేటోకు వ్యాపారులు లేక పోవడం వల్ల చక్కెర ధరలు పెరిగాయని మంత్రి చెప్పారు.

హోం మంత్రిని విమర్శించ లేదు: పవిత్రన్ ప్రకటన

హైదరాబాదు, మే 4:

హోం మంత్రి శ్రీ ప్రభాకరరెడ్డిని మిర్యాలగూడ తాను ఇంటర్‌వ్యూ అన్నలేదని సచివాలయం నెలవు మీద వెళ్లిన అడిషనల్ పోలీసు జి జి. శ్రీ పి. వి. పవిత్రన్ కక్ష ప్రకటనలో స్పష్టం చేశారు.

ఒక వార్తాసంస్థ ఎంపిన ఈ ఇంటర్‌వ్యూకు కొన్ని పత్రికలు సమువరం ప్రచురించాయి. శ్రీ ప్రభాకరరెడ్డికి కొత్తదాన్ తోనే గాక, అనేక కుంభకోణాలలో సంబంధం వున్నదనీ, అవి వెల్లడవుతాయనే అనను ఎదవి నుంచి తొలగించారని శ్రీ పవిత్రన్ ఈ ఇంటర్‌వ్యూలో అన్నారు.

పోలీసుశాఖ

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1931 - 1972)

గంటల పంచాంగం

శ్రీ దుర్మతి నామ సం. వైశాఖ శుద్ధ పాడ్యమి

1981 మే నెల 5 మంగళవారం తిథి పాడ్యమి ఉ. 5—53, విష్యా విదియ రా.2—10, కృత్తిక సా.5—11 వర్జ్యం ఉ.6—41 నుండి 8—05 కు ఆ 81 సం. మే 6 బుధవారం శుద్ధ విదియ రా. 10—48, రోహిణి సా. 2—28, వర్జ్యం ఉ. 7—22 నుండి 8—47 కు, వర్జ్యం సా. 7—32 నుండి 8—59 కు.

ఒరులెయివి యొనరించిన నంపరి యుపేయము తన మనంబునకగు డా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్
[మహాభారతము]

దుర్మతినామ సం. వైశాఖ శుద్ధ పాడ్యమి మంగళవారం.

అణుబాంబు తయారీకి దక్షిణఆఫ్రికా సన్నాహాలు

దక్షిణ ఆఫ్రికాకి ఒక ప్రత్యేకత ఉంది. ఆ దేశంలో శ్వేత జాతివారు నల్లజాతివారికన్నా గొప్పవారన్న సిద్ధాంతం ఇంకా కొనసాగుతోంది. భారతదేశంలో అంటరానితనానికి పునాదులు వేసిన సిద్ధాంతాలు కూడా మానవుల తొలి యొక్క రంగులనూ దనే ఆధారపడి ఉంటాయని చెప్పబడుతూ ఉంటుంది అన్ని విధాలుగానూ వెనుకపడి ఉన్నప్పటికీ భారతదేశంలో నల్లగా ఉండేవారికి దక్షిణ ఆఫ్రికాలో అటువంటివారికి పడుతున్న గతి పట్టుటం లేదు. ఇటీవల కొంతకాలం దాకా అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని కొన్ని రాష్ట్రాలలో నల్లజాతివారు అమానుషంగా చూడబడేవారు. భాష, రంగు, మతం - వీటికి సంబంధించిన వ్యత్యాసాలు ఇప్పటికీ ప్రపంచం అంతటా భయంకరమయిన సమస్యలని కొనసాగుతూ అవుతున్నాయి దక్షిణ ఆఫ్రికాలో నల్లవారే అధిక సంఖ్యాకులు కాని, తెలజాతివారు వారిని అణచివేయ్యగలుగుతున్నారు కొన్ని సందర్భాలు వంటివి పొడ సూపుతున్నప్పటికి మొత్తంమీద తెల్లవారిదే ఎయిచెయ్యిగా ఉంది దక్షిణ ఆఫ్రికా అణ్వస్త్రాన్ని తయారుచెయ్యబోతోందన్న వార్తని ఈ పరిస్థితితో అన్వయించి చూడక తప్పదు ఆఫ్రికా ఖండంలోని దేశాలలో విప్లవవాదుల చురుకుగా పనిచేస్తున్నారు. దక్షిణ ఆఫ్రికా పక్కన ఉండే దేశాలలో గెరిల్లా దళాలు బలపడుతున్నాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వం భయపడుతోంది దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వానికి పరోక్షంగానయినా అమెరికా సహకారం లభిస్తున్నట్టు వార్తలు తెలుపుతున్నాయి తమ దేశం అణుబాంబు తయారుచేసుకొనటానికి కావలసిన ఇంధనాన్ని తామే ఉత్పత్తి చేసుకుంటున్నట్టు దక్షిణ ఆఫ్రికా ఇంధన శాఖ మంత్రి శ్రీ షేక్లర్క్ ఈమధ్యనే ప్రకటించారు మానవుల మధ్య వ్యత్యాసాలకి సంబంధించిన ఆదుక భావాలన్నిటికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం వారు అణ్వస్త్రాలని చేతిలో ఉంచుకొన గలగితే ఏవిధంగా ప్రవరిస్తారో ఊహించటం కష్టం. అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్సు, చీనాలు అణుబాంబులు కలిగి ఉండటమే మానవజాతి ఉనికికి అపాయకరమని అంగీకరించనివారు ఎవరో లేనప్పుడు దక్షిణ ఆఫ్రికాలో అధికారంలో ఉన్నవారు అణ్వస్త్రాలని తయారుచేస్తే ఏమనుకొనాలో తెలియదు భారతదేశం, పాకిస్తాన్‌లు ఇటువంటి అస్త్రాలు ఉత్పత్తి చెయ్యరాదనేవారు దక్షిణ ఆఫ్రికా విషయంలో ఉదాసీనంగా ఉండటం ఆశ్చర్యం, ఆవేదన కలిగిస్తుంది. ఏమాత్రం నీలు ఉన్నా ఆ దేశం అణ్వస్త్రాలు తయారుచెయ్యకుండా దూసే బాధ్యత నాగరిక ప్రపంచమీద ఉంటుంది.

శాసన సభలో విహంగాంస

(వ పేజీ తరువాయి)

నక్సను బలవంతంగా సెలవులో ఎంపాలని శ్రీ సుందరయ్య అన్నారు. అత్యంత ఏకాభిప్రాయ సమస్యగా 329వ నిబంధన క్రింద నోటీసు ఇచ్చినప్పటికి, పాత్రికుల తీర్మానాన్ని మరిష్కరించ బడ్డకు తీసుకోవాలని శ్రీ సుందరయ్య కోరారు.

శ్రీ టి. సీతారామయ్య [ఇం. కాం.] 329వ నిబంధన చేరు, పాత్రికుల తీర్మానం చేయాలని పోలీసు కమీషనర్ ఉద్యోగ నిబంధనలను సభా హక్కులను ఉల్లంఘించారని ఆరోపించారు. పాత్రికుల తీర్మానాన్ని ముందు చేపట్టాలని అడగవలసి కోరారు.

ప్రభుత్వం జర్నలిస్టులకు సంబంధించి ఏదో చేయబోతోందనే 329 వ నిబంధన కింద నోటీసు ఇచ్చినట్టు జరిగిందని, కాపున గానీనే చర్చించాలని అన్నారు.

రెండూ ఒకేసారి ప్రస్తావనకి 329 నిబంధన కింద నోటీసు ఇచ్చినందున అంశాన్ని ముందు నిర్ణయించాలని శ్రీ కె. గోవిందరాజు (కమ్యూ) అన్నారు.

సభాపతి శ్రీ ప్రభాకరరావు ఈ విషయాన్ని తమ ఛాంబర్‌లో పరిశీలిస్తానని చెప్పారు. ముందుగా సభ ఉప్పొంగాలకు సంబంధించిన స్వప్రయోజనాన్ని 329 వ నిబంధన కింద చర్చ జరగే సమయంలో ఈ సభాపతి శ్రీ పి. శంకర్ రెడ్డి కార్యక్రమం నిర్వహించబడింది గా కోరి సభాపతి తమ ఛాంబర్‌లోకి వెళ్ళారు. తిరిగి సభాపతి తమ స్థానంలోకి వచ్చి 329 వ నిబంధన కింద, జంట నగరాల్లో శాంతిభద్రతలు, గూండాల ప్రకటన, పోలీస్ కమిషనర్ ప్రకటనకు సంబంధించి వచ్చిన నోటీసులు పరిశీలించామని, వాటిని మంగళవారం సభ చర్చించాక, మంత్రి ప్రకటన చేయగలరని ప్రకటించి, ఆ అంశాన్ని ముగించారు.

కన్హా పెద్దపులి అభయారణ్యం

2

జబల్‌పూర్‌కు 170 కి.మీ. దూరంలో సాత్పురా పర్వత శ్రేణిలోని మేఖలా పర్వతములు మధ్య ఎత్తైన ప్రదేశము మరెక్కడా కన్పించవు. అభయారణ్యములో కల వివిధ జంతువుల అభివృద్ధికి వేర్వేరు పరిస్థితులు అవసరమని, కన్హా అభయారణ్య ప్రాజెక్టు నిర్దేశకుడు. డా. పన్వార్ తెలియ జేశారు.

కన్హా అభయారణ్యంలో బైసన్ మంద

వృక్షములలో కూడిన దట్టమయిన అడవులలో కూలుకున్న కన్హా అభయారణ్యాన్నికి మార్చి మూడవ వారంలో ఢిల్లీ నుండి ఒక పత్రికా విలేకరుల బృందం ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరోలోని ఓపోర వ్యవహారాల ప్రచార నిర్దేశకుడు వేమరాజ భానుమూర్తి సంరక్షణలో వెళ్లినప్పుడు పజీవము లైన వన్య మృగాలను వాటి సహజ స్థానాలలో చూసినప్పుడు కలిగే ఆనందమే నిజమైన ఆనందం అన్న సంగతి ప్రస్ఫుటమైనది. ప్రకృతిశోభను పరిపోషించుటలో వన్య మృగముల పాత్ర, వన్య మృగముల రక్షణలో అభయారణ్యముల పాత్ర ఎంత ప్రధానమో అర్థమైంది.

మాండ్లా, బాలాఘాట్ జిల్లాలలో గల ఈ అభయారణ్యంలో పెద్దపులి, చిరుతపులి, ఎలుగుబంటు, అడవికుక్క, బైసన్, మచ్చలలేడి, బారసింగ, సాంబర్, మొరిగేలేడి, ఎలుకమూతిలేడి, బ్లాక్‌బక్, నీలగాయి, అడవిపంది, వెనుకి, లంగూర్ అడవికోడి మొదలగు అనేక వింత జంతువులు సంచరించుచున్నవి. ఈ అభయారణ్యము బారసింగ, అడవికుక్క, బ్లాక్‌బక్, పెద్దపులి, వినిష్టమైనవి పోకుండ తోడ్పడింది.

బారసింగ మధ్య ఇండియా ఉపజాతి ఈ అరణ్యములో తప్ప ప్రపంచంలో ఎక్కడా లేదు. అంతరించిపోయిన జాతి అని భావించబడుతూ వచ్చిన ఈ జాతి 1970 లో కనిపించింది. ఈ అరణ్యములో ఇప్పుడు 60 బారసింగ పిల్లలు ఉన్నవి. పరిశుభ్రమైన ఆ నివాసం పోలిన కారణంగా ఎవరో మంత్రులు, ఇరవై ఏడుగురు వర్గములవారు పోలు కానిపిలిచే దాని సామాన్య తెలుగు అనువాదములు, అక్షరాలా వెనుకబడినవారు పోజగుటకు వీలు లేదు. ముఖ్యంగా ఒక చోట కాపరెంటి ఎత్తైనా అనుకున్నా, మనిషియాకు పెరిగిన దొరకదు. కొందరు సంస్థలు గొప్పవాళ్ళే పేర్లు పెట్టి దాటుకు నిరిపిస్తారు. ఇంత సామాన్య సూత్రాలు అర్థమయినా దొరకనివే వారు పేర్ల పెట్టి పెట్టుకుని ఆ పథకం పోలు కాపరెంటి సాధ్యమా?

వై. ఎస్. మహాప్రస్థానరెడ్డి, 2253, నాగులబట్టినిధి, జుమ్లుపేడుగు, (పదు).

ఇదెక్కడి న్యాయం?

అర్యా, నీటిపారుదల శాఖలో పని చేయు పల్లు వర్కర్లకి సిబ్బందికి ప్రతి 3 సంవత్సరాలకు ఒక గ్రేడు పెంచమని ప్రభుత్వం జి.ఒ. నెం. 107ను తేదీ 7—2—74న జారీ చేసింది. సవరణ ఉత్తర్వు ప్రకారం సిరిసిల్లా స్కూల్, మానిటరింగ్ ఇంజనీరు గారు 4—1—78 న 5గురు సిబ్బందికి, 6గురు జూనియర్లకు గ్రేడు పెంచారు. మేము 18—1—78 న కడప ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారి ద్వారా విన్నవించుకున్నాము. ఇంకెవరు 1 గ్రేడు కూడా ఇవ్వలేదు. 28 సం.ల సర్వీసు కలిగినా, రిటైరైనా వారు సవరణ జి.ఒ.ను అమలు చేయలేదు. ఇప్పుడు నా జూనియర్ కన్నా నా బేసిక్ నెలకు రూ. 120లు ఎక్కువ. ఇదెక్కడి న్యాయం? కాబట్టి ప్రభుత్వమువారు నాకు గ్రేడు పెంచుటకు ఆదేశించగలరు.

జి. రామచంద్రయ్య, పల్లు ఇన్‌స్పెక్టరు, ఇ. అండ్ పి. డి., కైత్లీ కోడూరు (పదు).

అమెరికా అపూర్వ ఆదర్శం

అర్యా, విజ్ఞాన, సాంకేతిక రంగాలలో ప్రపంచం అమెరికా లేకం ముందడుగు వేయాలని శ్రీకరించడంలో సందేహం లేదు. మొట్టమొదట 'అపోలో' రాకెట్ వ్యోమగాములు, అర్మస్ట్రాంగ్, ఆల్డ్రిన్, కాలిన్స్) మానవులకు చంద్ర లోకాన్ని దిగండి తొలుత అమెరికాకు దక్కినట్టుంది. భూమి ఇంధనం పరి భద్రపరచి తేసి ఈనాడు రాకెట్ ద్వారా సుదూర విహారాన్ని అంతరిక్షాన అంతరిక్షంలో పంపి రెండుసార్లు విజయాన్ని విరజాపించుకొన్నది. ఇవి వారకు ప్రతి అగ్ర రాజ్యం ప్రయోగించిన రాకెట్లన్నియు అత్యాధునికతంగా పని చేసినవి. అలా కాక, ఈ ప్రయోగంలో ప్రత్యేక పద్ధతి రూపొందించడం సాంకేతిక రంగానికే మేలుగా గ్రహించబడతాయి.

ఏదైనా కొత్త విషయ జ్ఞానం, క్షుణ్ణంగా ప్రయోగ శాలలో పరిశీలించి, పరిశోధించి, పరిశీలించి, పర్యవేక్షణ జరిపి ప్రపంచ ప్రజలకు ప్రచురించుట ఆ ప్రభుత్వం యొక్క ప్రగతి నిరూపిస్తుంది. అదే కాని, నిలువైన సమయాన్ని అనవసరంగా వృధా చేయు వాగ్దానాలు, వర్ణింపులు అనవసరం. ఇలాంటి ప్రయోగాలు కేవలం ఒక రంగానికే పరిమితం కాక, అన్ని రంగాలలో కృషి పత్రులు, విజ్ఞాని, సాంకేతిక శాస్త్రవేత్తలకు తోడ్పడుతుందని భావించబడుతుంది.

అలా కాక, గూడచారి కార్యక్రమాలకు, ప్రచ్ఛన్న యుద్ధం, మానవాళి నాశనానికి వినియోగించడాన్ని అవాదు రామాడ లని తలంచుము. ప్రస్తుతం అమెరికా చేసిన ప్రయోగ శాంతి ప్రయోజనాలకే కాక, విద్యా సహకార, విజ్ఞాన, వాణిజ్య రంగాలలో దేశాల స్నేహంలో అభివృద్ధి పరిచినట్లవుతుందని కాంక్షిస్తాం. ఇది మానవుని చేస్తూయున్న సమస్త్రలమైన కృషిలో ఒక మహాసోపానం ప్రారంభ పెట్టినట్టవుతుందని నమ్మవలసినదిగా వుంది.

కె.వి. కె. రావు, పీఠాపురం, (ప్ర. జా. క.), భువనగిరి—511567.

ఎవరికోసమని?

అర్యా, ఈ తెలుగు మహిళలు ఎవరి కోసము? నీటికి ఎంత ఖర్చు అయినది? ఈ మహిళలు ఎంత పనుకు ఎంత మందికి ఉపయోగపడినవి? ఇది కేవలము రాజకీయ వాళ్ళకులకు ధనికులకు లబ్ధి కేవలం సామాన్య కూలీలకి కూడా ఉపయోగ పడుటలేదు.

ఈ తెలుగు మహిళలు తెలుగు వారి కోసమే కదా! మరి తెలుగు వారు ఏ పరిస్థితులలో ఉన్నారు? మరి తెలుగు వారి జీవిత కాలములు చదివి తెలుగు వారి భాషను ప్రోత్సహించుట చాలా అవసరము.

ఈ తెలుగు మహిళలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 10 లక్షల రూపాయలు ఖర్చు ఎందుకు ఎవరి లక్ష్యాలు? ప్రజలకు ఇచ్చి ఉంటే ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చెంది ఉండేది.

సూడ్లుల శ్రీనివాస సుధాకర అర్యా, ఇంటి నెంబరు 4—147, 3వ రోడ్, కొత్తపేట, అనంతపురము.

"శంకర జయంతి"

అర్యా, శ్రీ అది శంకరాచార్యులు వారు భరతదేశములోనుమూడవ ద్వైతులలో ఒకరు. ఉపాధ్యాయులలోనే ప్రసిద్ధులైన ఆయన హిందూ మతమును అత్యంత క్లిష్ట సమయములో రక్షించి దానిని పునరుత్థాపించినారు.

అనంతశ్యామలైన ఆయన భక్తులు తమ గృహములందు,దేవాలయములలోను, బహిరంగ ప్రదేశములలోను ప్రతి సంవత్సరము ఆయన జన్మదినమును ఒక్కతో పూజలు జరుపుకొనుచున్నారు. ఇలాంటి జన్మ దిన సందర్భముగా ఇచ్చినటులనే శంకర జన్మ దినమునుకూడా ప్రభుత్వము సెలవు ఇచ్చినదో మనదేశములోని హిందువులందరు మిక్కిలి సంతోషముతో 'శంకర జయంతి' జరుపుకొందురు.

ఈ సంవత్సరములో మే నెల 8వ తేదీ శంకర జయంతి వచ్చినది. ఈ ఏడాది నుంచి ప్రారంభించి ప్రతి ఏడాది శంకర జయంతిని భారత ప్రభుత్వము సెలవు దినముగా ప్రకటించగలదా?

బృందావనం బదరీనాథ్, సాధ్వి నగరము, కాకినాడ—533003.

అపరాధపు శిక్ష

అర్యా! చేనేత సహకార సంఘములకు బిల్లు కో—ఆపరేటివ్ సెంట్రల్ బాంకుల ద్వారా ఆర్. బి. ఐ. III పథకం అప్పులు సంతరించేయ బడుతున్నవి. ప్రతి సంవత్సరము డిసెంబరు మాసములో చేనేత సహకార సంఘములు ఇండి అప్పులు రెన్యూవల్ నిమిత్తం దరఖాస్తులు బ్యాంకులకు సమర్పించవలసి ఉంటుంది. అలాగే ఏవి అప్పులు కట్టవలసి ఉంటుందో వాటి వివరాలు కూడా సమర్పించవలసి ఉంటుంది. ప్రతి సంవత్సరము డిసెంబరు మాసములో చేనేత సహకార సంఘములు ఇండి అప్పులు రెన్యూవల్ నిమిత్తం దరఖాస్తులు బ్యాంకులకు సమర్పించ వలసి ఉంటుంది.

ప్రకాశం జిల్లాలోని చేనేత సహకార సంఘములు గత డిసెంబరు నెలలో అప్పులు రెన్యూలు నిమిత్తము జిల్లా కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకునకు దరఖాస్తులు పంపియున్నవి కానీ గత మార్చి నెలాఖరువరకు బ్యాంకువారు అప్పులు రెన్యూలు చేసియుండ లేదు. అప్పులు రెన్యూలు చేయబడ నందున గత మూడు మాసముల నుండి బ్యాంకు లావాదేవీలు ఆగిపోయిన కారణమున, చేనేత సహకార సంఘములు అనేక కష్ట నష్టములకు గురి అయినవి.

ప్రస్తుతం జిల్లా బ్యాంకువారు గత మూడు మాసములకు సమానులు వడ్డీ 6వ్వర శాతం, అపరాధపు వడ్డీ 3వ్వర శాతం వసూలు చేయుచున్నారు. పరాసములో దరఖాస్తులు పంపినవారా రెన్యూలు చేయక 3 మాసములు కాలహరణమువేసి, చేనేత సహకార సంఘములకు అర్థమయిన అనేక కష్ట నష్టములు కలిగించి, అపరాధపు వడ్డీ వసూలు చేయుట మిక్కిలి శోచనీయము.

అగిరేపు కేశవరావు, చేనేత సహకార సంఘ ప్రెసిడెంటు, చీరాల.

అ కొత్త జీ-ఆడవారు

అర్యా మార్చి 26వ తేదీ పత్రికలో "ఆడవారు— అకావారు" అనే శీర్షికలో ప్రచురించిన లేఖ చదివాను. ఇర్. సత్యకృష్ణ (నగరం) గారు, కాలమానాన్ని దృష్టి పెట్టి పరిగా అనుగుణ చేసుకోలేదని పేర్కొన్నారు. కాలమానాలు నేటి మహా ఇంగ్లీ స్త్రీలపై పెట్టు పెరిగిన అర్యా తాలు మారు శంగాలు అన్నారూపాల్ని దృష్టిలోనుంచుకొని స్త్రీ అభ్యుదయ పథకమై సహకారంలోని పురుషులలో ధైర్యాన్ని నాశనాన్ని జరిపే కృషిలో భాగంగా సూర్యులు ప్రచారం చేస్తున్నారు. దాని "కృష్ణగారు సూర్యులను ఇంగ్లీషే అన్నారుంటే అకావారిపై ఆలోచన చేస్తూ అనుసరించి అప్పోన్ని పెంచుకుంటున్నారనిపిస్తోంది.

ప్రజలు ఇందిరాలేలదని గౌరవించి పదవి కట్టబెట్టారు. అలానే జనతాపార్టీ అతి ప్రధాన మంత్రి సంగవాడని బుద్ధాలు ఇచ్చిన ఏ తలని గట్టి (ఎదలేదు.

జనతా పార్టీలో అన్నల లోపించి విరిగిపోయి అల్లకల్లోలం అంత కలహాలు కారణంగా పార్టీ బలహీనపడుటం రాయబారులు వివిధ సమస్యల పరిష్కారంలోపై దృష్టిని కేంద్రీకరించక పదవులపై తీవ్ర ప్రయత్నంలో నిరసిత వ్యవస్థ కుంటుపడుటం మధ్యంతరం మిక్కిలోల్లో ప్రజలు ఇందిరాకే లేక పార్టీని ఏక త్రాటిపై నడిపించగలదని అనే మాట పార్టీలోని వారికి మేలు వాక్కు కనుక పార్టీలో అనైక్యత ఉండబోదని అవిశ్రాంత పరిస్థితులను చక్కబరచి దేశంలో మన్నన చేయగల వేరు ఉన్న అన్ని పార్టీల్లోకి మేలు గైన ఇందిరా కాంగ్రెసేకే ఉందని మంచి చేయాలన్నా కీడు చేసినా పైనాన్నా అమెకు అనుమతిస్తే అని తనపాత్ర జరిగిన నిరంకుశత్వ పాలకు పశ్చాత్తాపం పొంది పవిత్రురాలైంది కనుక ఇక మీదట ఇలా జరుగకూడదని భావించి ఇందిరా కాంగ్రెసుకు పట్టంగట్టారు. ఇందిరాజీకి నివాసం అప్పగించారు. కనుక ఇందిరాజీ స్థానంలో 'ఇంద్రుడే' పేరుగల పురుషుడున్నా ప్రజలు అతనికే పట్టం కట్టి ఉండే వారు. అంటే ఇందిరను గెలిపించడంలో ఆమె తెలివి తేటలు, ధైర్య సాహసాలు, ముందుచూపుతో నేర్పు కోర్పు వాస్తవానికి వగైరా సుగుణాలను ప్రజలు పరిగణలోకి తీసుకున్నారు కాని లేమి జాలిని జమీన్ ఆడదని దృష్టిలో పెట్టుకొని గౌరవించి గెలిపించలేదని తెలుస్తుంది.

పి.పి.సి. కళ 6—9—23(2) రెయిన్ బో ఆలయవీధి తానా—1.

చేయూత నివ్వండి

అర్యా, మన మాతృ భూమిలోనైన హిందూ దేశములో హిందూ సంప్రదాయం క్షీణించుచున్న ఈ రోజులో సంవత్సరము నకు ఒకసారి జరుగెడు పుణ్య తీర్థపు రోజులో కూడా దైవ దర్శనమునకు ముయమములను నిర్మించుటకు శోచనీయము. ఇతర ప్రదేశముల నుండి వెళ్ళు యాత్రికులకు దైవ దర్శనమునందు అసంతృప్తి కలిగే యాత్రికులను తొలగిస్తారని నమ్మకం.

అదిమూలం 'వెంకట నారాయణరావు, మామిడివారిపేట పంగొల్లు—534260.

విద్యారంగం-నేటిసమస్య

విద్య వ్యాపారమా !

విద్య వ్యక్తికి జ్ఞానచేతం. అది సభ్య మానవ జాతికి జవం, జీవం. ఇలు వంటి విద్యను వ్యాపారంగ మలచి. దానికి జీవాన్నిపోసి, పోషిస్తుంటే అది చైతన్య వంతంగ మారి అనేకానేక పరిష్కారము కాని సమస్యలను సృష్టించి పెడుతోంది. కష్టపడి చదవకుండ విద్యార్థులు కృతార్థులవుతున్నారు. కాపీకొట్టే విధానాన్ని అరికట్టవలసినది పోయి టీచర్స్ తమకు తామే సమాధానములు చెప్పుట చేత కంచే చేమమేయు పరిస్థితి ఏర్పడుతున్నది. ప్రభుత్వ నిధి నుంచి సక్రమంగా జీతం అందుకుంటున్న బోధకు

లకు ఆ అధికారం ఎక్కడ నుంచి వచ్చింది? నిజమైన విలువలను విద్యార్థులు అవగాహన చేసుకుని విజ్ఞానం పొందవలెనను తలంపు విద్యాధికారులకు ఉన్న యెడల విద్యను వ్యాపార దృష్టితో చూడనే చూడరు. పరీక్షాధికారులు లంచం పుచ్చుకుని ఇతర అవినీతి మార్గాలకు లోబడి ఎక్కువ మార్కులు వేయటం వలన నిరక్షర కుక్షులు అధికార పదవులకు ఎగబాకుతున్నారు. విద్యార్థులను స్వంత పనులకు వినియోగించుకొనే టీచర్స్, యువకులను తప్పు దారిలో మళ్ళించే లెక్చరర్స్, సీట్ల కొరకై డొనేషన్స్ తీసుకుంటున్న ప్రిన్సిపాల్స్, తనయుల ఉత్తీర్ణత కొరకు డబ్బును గుప్పిస్తున్న తలిదండ్రులు విద్యాసంస్థల లక్ష్యాలను, ఆదర్శాలను ఏమని చాటి చెప్పుతున్నాయి? ఆయా బోధకులను 'జాయిన్' చేసుకునే విషయంలో ధనానికి తొంగి ప్రవర్తించే అధికారులు 'టీచింగ్ కెపాసిటీ' లేని దద్దమ్మలను చేర్చుకొనటంతో క్లాస్‌లో లెసన్స్ అర్థం కాని విద్యార్థులు ట్యూషన్స్‌కువెళుతుంటే వాటిరేట్లు ఆకాశాన్ని అధిగమిస్తూ మధ్య తరగతి తండ్రులను పీల్చి పిప్పి చేస్తున్నాయి. అదీకాక ప్రైవేట్ కళాశాలలో మధ్య తరగతి ప్రజల జీవనానికి అందుబాటులో లేని ఫీజులు తీసుకొనుట పరిపాటి అయినది. ఇదిలా ఉండగా ఆరోగ్యవంతులైన యువకులను రాజకీయ నాయకులు ఎర చూపి రాజకీయాల్లోకి దింపటంతో విద్యార్థులు అన్ని విధాలా సర్వనాశనమై పోతున్నారు. పరీక్షా సన్నాహకులు రక్షణలేక విద్యార్థి బాహుళ్యానికి అందుబాటులోకి వస్తున్నాయి. విద్యతో సంబంధంలేని సమ్మెలను చేస్తున్న విద్యార్థులను ప్రభుత్వం ఎందుకు శిక్షించదు? ప్రభుత్వాధికారులకు ఆ ధైర్యం, చొరవ లేనివాడు తానవాలకు, చట్టాలకు బలం ఏముంటుంది? ఈ వ్యాపార దృష్టి కొనసాగినన్నాళ్లూ నేటి బాలలు రేపటి పౌరులైనవిదవ వారికి సంఘంలో రక్షణ లేక మనుగడ క్షణ క్షణ గండం అవుతుందనుట తథ్యము. భారతదేశం లెక్కకుమించిన సమస్యలతో బాధపడుచు సతమతమవుతున్న స్థితియందు సైతము విద్యను ఒక వ్యాపారంగ అలవరుచుకున్న బోధకులమీద విద్యాధికారులు ఎటువంటి చర్యలను తీసుకోనకపోవటం అనేది సిగ్గు పడాల్సిన విషయంగ పేర్కొనేందుకు సాటి విద్యార్థినిగా నాకు ఎంతో అవమానంగ ఉంది.

దేవరకొండ సుధా పద్మిని
ఏ లా రు.

హైదరాబాదు టి. వి.

5 5 81 మంగళవారం

సిలింగ్ డివిజన్ డాక్యుమెంటరి, ఆర్యభట్ట మహాభాగ్యం, జానపద వివాదిని, వార్తా దర్శిని, హిందీ కార్యక్రమం.

మనసినిమాలు

మన సినిమాలు శీర్షిక క్రింద ప్రచురించిన లేఖలు వ్రాసిన వారికి ఇస్తున్న పారితోషికం బదులుగా ఇకపై ఒకసారి లోపాలు ఆంధ్రపత్రిక దినపత్రిక పంపబడుతుంది.

ట్రంకాల్ విచిత్రం

మన సినిమాలో చెలిపోవ్ లూప్ [పల్లికా]లం మంది "ట్రంకాల్" చేస్తూ ఉంటారు! మరి అదెలా సాధ్యం?

శ్రీమతి ఎ. భాగ్యవతి, వెదుళ్లపల్లి.

బ్రేకులు

అర్యా, ఎక్కడో మలేసియాలోని కౌలాలంపూర్‌లో తెలుగు ప్రవంతి నుబోసులు జరపటం అర్థం కాబటలేదు. కౌలాలంపూర్ అంటే ఆంధ్రప్రదేశ్‌కు ఏమీ వేం కిలోమీటర్లు ఉన్నవి. పరిశుద్ధ ఆ నిధులకు పోలు కాబట్టేంటే ఎవరో మంత్రులు, ఇరవై ఏడుగురు వర్గములవారు పోలు కానిపిలిచే దాని సామాన్య తెలుగు అనువాదములు, అక్షరాలా వెనుకబడినవారు పోజగుటకు వీలు లేదు. ముఖ్యంగా ఒక చోట కాపరెంటి ఎత్తైనా అనుకున్నా, మనిషియాకు పెరిగిన దొరకదు. కొందరు సంస్థలు గొప్పవాళ్ళే పేర్లు పెట్టి దాటుకు నిరిపిస్తారు. ఇంత సామాన్య సూత్రాలు అర్థమయినా దొరకనివే వారు పేర్ల పెట్టి పెట్టుకుని ఆ పథకం పోలు కాపరెంటి సాధ్యమా?

వై. ఎస్. మహాప్రస్థానరెడ్డి, 2253, నాగులబట్టినిధి, జుమ్లుపేడుగు, (పదు).

ఇదెక్కడి న్యాయం?

అర్యా, నీటిపారుదల శాఖలో పని చేయు పల్లు వర్కర్లకి సిబ్బందికి ప్రతి 3 సంవత్సరాలకు ఒక గ్రేడు పెంచమని ప్రభుత్వం జి.ఒ. నెం. 107ను తేదీ 7—2—74న జారీ చేసింది. సవరణ ఉత్తర్వు ప్రకారం సిరిసిల్లా స్కూల్, మానిటరింగ్ ఇంజనీరు గారు 4—1—78 న 5గురు సిబ్బందికి, 6గురు జూనియర్లకు గ్రేడు పెంచారు. మేము 18—1—78 న కడప ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారి ద్వారా విన్నవించుకున్నాము. ఇంకెవరు 1 గ్రేడు కూడా ఇవ్వలేదు. 28 సం.ల సర్వీసు కలిగినా, రిటైరైనా వారు సవరణ జి.ఒ.ను అమలు చేయలేదు. ఇప్పుడు నా జూనియర్ కన్నా నా బేసిక్ నెలకు రూ. 120లు ఎక్కువ. ఇదెక్కడి న్యాయం? కాబట్టి ప్రభుత్వమువారు నాకు గ్రేడు పెంచుటకు ఆదేశించగలరు.

జి. రామచంద్రయ్య, పల్లు ఇన్‌స్పెక్టరు, ఇ. అండ్ పి. డి., కైత్లీ కోడూరు (పదు).

అ మెరికా అపూర్వ ఆదర్శం

అర్యా, విజ్ఞాన, సాంకేతిక రంగాలలో ప్రపంచం అమెరికా లేకం ముందడుగు వేయాలని శ్రీకరించడంలో సందేహం లేదు. మొట్టమొదట 'అపోలో' రాకెట్ వ్యోమగాములు, అర్మస్ట్రాంగ్, ఆల్డ్రిన్, కాలిన్స్) మానవులకు చంద్ర లోకాన్ని దిగండి తొలుత అమెరికాకు దక్కినట్టుంది. భూమి ఇంధనం పరి భద్రపరచి తేసి ఈనాడు రాకెట్ ద్వారా సుదూర విహారాన్ని అంతరిక్షాన అంతరిక్షంలో పంపి రెండుసార్లు విజయాన్ని విరజాపించుకొన్నది. ఇవి వారకు ప్రతి అగ్ర రాజ్యం ప్రయోగించిన రాకెట్లన్నియు అత్యాధునికతంగా పని చేసినవి. అలా కాక, ఈ ప్రయోగంలో ప్రత్యేక పద్ధతి రూపొందించడం సాంకేతిక రంగానికే మేలుగా గ్రహించబడతాయి.

ఏదైనా కొత్త విషయ జ్ఞానం, క్షుణ్ణంగా ప్రయోగ శాలలో పరిశీలించి, పరిశోధించి, పరిశీలించి, పర్యవేక్షణ జరిపి ప్రపంచ ప్రజలకు ప్రచురించుట ఆ ప్రభుత్వం యొక్క ప్రగతి నిరూపిస్తుంది. అదే కాని, నిలువైన సమయాన్ని అనవసరంగా వృధా చేయు వాగ్దానాలు, వర్ణింపులు అనవసరం. ఇలాంటి ప్రయోగాలు కేవలం ఒక రంగానికే పరిమితం కాక, అన్ని రంగాలలో కృషి పత్రులు, విజ్ఞాని, సాంకేతిక శాస్త్రవేత్తలకు తోడ్పడుతుందని భావించబడుతుంది.

అలా కాక, గూడచారి కార్యక్రమాలకు, ప్రచ్ఛన్న యుద్ధం, మానవాళి నాశనానికి వినియోగించడాన్ని అవాదు రామాడ లని తలంచుము. ప్రస్తుతం అమెరికా చేసిన ప్రయోగ శాంతి ప్రయోజనాలకే కాక, విద్యా సహకార, విజ్ఞాన, వాణిజ్య రంగాలలో దేశాల స్నేహంలో అభివృద్ధి పరిచినట్లవుతుందని కాంక్షిస్తాం. ఇది మానవుని చేస్తూయున్న సమస్త్రలమైన కృషిలో ఒక మహాసోపానం ప్రారంభ పెట్టినట్టవుతుందని నమ్మవలసినదిగా వుంది.

కె.వి. కె. రావు, పీఠాపురం, (ప్ర. జా. క.), భువనగిరి—511567.

ఎవరికోసమని?

అర్యా, ఈ తెలుగు మహిళలు ఎవరి కోసము? నీటికి ఎంత ఖర్చు అయినది? ఈ మహిళలు ఎంత పనుకు ఎంత మందికి ఉపయోగపడినవి? ఇది కేవలము రాజకీయ వాళ్ళకులకు ధనికులకు లబ్ధి కేవలం సామాన్య కూలీలకి కూడా ఉపయోగ పడుటలేదు.

ఈ తెలుగు మహిళలు తెలుగు వారి కోసమే కదా! మరి తెలుగు వారు ఏ పరిస్థితులలో ఉన్నారు? మరి తెలుగు వారి జీవిత కాలములు చదివి తెలుగు వారి భాషను ప్రోత్సహించుట చాలా అవసరము.

ఈ తెలుగు మహిళలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 10 లక్షల రూపాయలు ఖర్చు ఎందుకు ఎవరి లక్ష్యాలు? ప్రజలకు ఇచ్చి ఉంటే ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చెంది ఉండేది.

సూడ్లుల శ్రీనివాస సుధాకర అర్యా, ఇంటి నెంబరు 4—147, 3వ రోడ్, కొత్తపేట, అనంతపుర



(నిన్నటి సంచిక తరువాయి)

ఆ మాటతో రవణమ్మకి ఎక్కడలేని పౌరుషం, పట్టింటి అభిమానం పుట్టుకొచ్చాయి "అసేకాని పనులూ కావు. వాళ్లేం చెడిబతికిన మనుష్యులూకారు, అడ్డమైన వాళ్లూ వాళ్లని దెబ్బదానికి" అంటూగన్ మంది.

"ఇదిగో...ఒసేస్ !...నేను అడ్డమైన దాన్నేనే..,అవునే...మరి నేను ఇంటికి వచ్చిన చుట్టాన్ని పచ్చడి బండతో తన బట్టలు కొట్టి చంప నగలూ నట్రా, రొక్కం రొష్టూ అంతా పడేసుకున్నాను కదూ మరీ !" అంది తులశమ్మ వెటకారంగా, బారలు చాపుకొని అభినయిస్తూ.

అత్తగారు తన సింతరండ్రి కొడుకైన బిదంబరాన్ని అలా సూటుగా విమర్శించి, గుండెలు పెల్లగించేలా దెప్పి పొడిచేసేటప్పటికి, నమాధానం ఎలా చెప్పాలో తోచక ఒక్క క్షణం రవణమ్మ నిశ్చేష్టురాలై ఉండి పోయింది.

"ఇదిగో నేను మళ్లీ ఖచ్చితంగా చెప్తున్నాను. ఆ సీతను నేను చచ్చినా పెళ్లి చేసుకోను. అందువల్ల ఇహాళ కాకపోతే రేపైనా వాళ్ల రెండువేలూ నాళ్లకి తిరిగి మీరు ఇచ్చేయవలసి వస్తుంది. ఇప్పుడు మీరా డబ్బు పెట్టి సోపాలా సోకులూ కొనుక్కుంటేరేవు డబ్బునరబ్బాటలు చెయ్యలేక నానా అవస్థపడతారు. ఆనక నీ ఇష్టం" అని తల్లీ తండ్రికీ తండ్రికీ ఉమ్మడిగా ఒక హెచ్చరికచేసి ముందు గదిలోకి వెళ్లి పోయాడు రాంబాబు.

చలపతి గుండెల్లో రాయిపడింది. అలా అయితే, తనా డబ్బు ఎక్కడనుంచి తీసుకు వచ్చి చిరంజీవికి నర్దేటట్టు? ప్రశ్నార్థకంగా భార్యకేసి చూశాడు. ఇంత పరదాపడి కొనుక్కొన్న ఆ రెండు వస్త్రములూ తిరిగి ఇచ్చేయ్యడానికి రవణమ్మ మనస్సు సుతరామూ ఇష్టపడలేదు. కాపురానికి వచ్చి పాతికేళ్లయితే, ఇన్నాళ్లకి కదా మనమువడి ఈ రెండూ కొన్నది ? తన ముద్దూ ముచ్చటా ఏం తీరిందని ? తన కోరికలూ ఆశలూ ఏం నెరవేరాయని? ఏం జరిగితే అది జరుగుతుంది, ఏవైనాసరే వాటిని తిరిగి కొట్లో ఇచ్చేసేది లేదు.

ఇలా వో నిర్ణయానికి వచ్చేక, రవణమ్మ ముఖంలో వో కొత్త మొండితనం, వో తెగింపూ ప్రస్ఫుటంగా కనిపించాయి. "ఆ—వాడి మొహం ఈ కుర్ర నాగమ్మ మాటలకి అంత ప్రాధాన్యం ఇవ్వడం ఏమిటి పోనిద్దూ" అనుకొని ఉత్తి నోటికే వోహార్పు చుట్టుకుంటూ, విసురుగా తల ఇటు తిప్పి "పాడు తర్వాత కచ్చి భోజనం చేస్తాడు కాని, మీకు కానియ్యండి" అంది కుంచటి పాలని ఉప్పునీళ్లిగన్నెవి చేతిలోకి తీసుకుంటూ.

"అయితే సరే" అన్నట్లు తలఆడించి చలపతి పరిశీలన చేశాడు

ఇంతలో ముంబయి గదిలోంచి గట్టిగా కేకలు వినిపించసాగాయి

"పొద్దుట అనగా వెళ్లిన దానివి ఇప్పుటి దాకా ఎకరాడ వూడేగన్ ? చెప్పు చెలితే కాని నిన్ను లోపలికి రానిచ్చేది లేదు" అంటూ గట్టిగా అరుస్తున్నాడు పోయాడు. అంటే కూతురు, శశికాంత్‌తో మనీ హద్దులు మీరి ప్రవర్తించి వుంటుందని నమ్మడానికి అతని మనస్సు ఎందుకో అంగీకరించలేదు. అయినా ఎదిగిన కూతురికి అదనెరిగి పెళ్ళి చెయ్యలేక పోయాన్న తన అశక్తత, ఎక్కడో అడ్డుదారిన పోలు నుంచి కూని అనుమానిస్తున్నట్లనిపించింది.

వాడు. . వాడా. శశికాంత్, ఎలాంటి వాడో తెలుసా? కాలేజీలోనా, వూరిలోనూ వాడికి మంచి పేరు లేదు అన్నాడు రాంబాబు.

స్నేహలత కోపంగా చూసింది.

వూరిలో తండ్రిడి ఉన్న పలుకుబడిని ఉపయోగించుకొని, వాడిష్టం వచ్చినట్లు ఉంటున్నాడు!

స్నేహలత ముఖం ఎర్రబడింది.

పైగా దబ్బున్నవాడు. అలాంటి వాడు మనలాంటి బీద వాళ్ళని సమాజ శత్రువులుగా చూచ్చూ సర్వనాశనం చెయ్యడానికే ప్రయత్నిస్తాడు కాని, మన పట్ల స్నేహం, ఆప్యాయత ఏం ఉండవు. అంతా నటన. అది నమ్మి. . .

స్నేహలత మాట్లాడకుండా వూరుకోలేక పోయింది. అలాంటి సంకుచితమైన ఆలోచనలు నీకు కాని, అయనకి లేవు. అలాంటి మనిషే అయితే నీ జీతం కట్టడం కోసం రెండు వందలు ఎందుకిస్తారు? అంది.

రాంబాబు శరీరంలో రక్తప్రవాహం ఒక్కమారు ఆగి పోయింది. నిశ్చేష్టుడై నిలబడిపోయి "ఏమిటి ? . . . నా జీతం వాడు కట్టాడా? అన్నాడు.

"కట్టమనే ఇచ్చారు. . కానయితే అప్పటికే. . .

ఏ. . .ఏ. . . నా కోసం అని వాడి దగ్గర నువ్వు డబ్బు పుచ్చుకుంటావా? పిన్న లేకపోతే తినకోదానికే? వాడు నీ మీద జాలి పడి ఇచ్చాడనుకున్నావా? . . ఫీ అందం. . వయస్సూ. . .

నోర్ముయ్యి , అరిచింది రవణమ్మ.

వాడి నోరు మూయించేస్తావే! మరి లోకం నోరో?. . . అంది తులశమ్మ నిప్పులు కక్కుతూ. . .

'ఏ జీతం కోసం శశికాంత్ దగ్గర మేము డబ్బు తీసుకున్నామని తెలిసే సరికే నువ్వింత అనమాన పడుతున్నావే, మరి ఆ అనమానం రాణి నిజంగా నీ జీతం కట్టినప్పుడు అని పించలేదా? అంది స్నేహలత వెటకారంగా.

'రాణి కట్టిందా నా జీతం! అన్నాడు రాంబాబు.

'ఎవరూ? డి.ఎస్.పి. గారి కూతురా! విన్నట్లే యాడు చూచారి.

ఎవరా రాణి? అంది రవణమ్మ ఆశ్చర్యంగా.

అబద్ధం! అనాడు రాంబాబు.

రాదు. . నిజం. . .అన్నదాంట నిజం. . . నా చెవుల్తో మేము విన్నాము ఆ అమ్మాయి ఒక స్నేహితురాలికి చెప్తూ వుండగా. పైగా ఏమంటో తెలుసా? బాగానిడి ఈ మధ్య అరగతి మనుష్యులకి సహాయం చెయ్యకూడదు. వాళ్లకి కృతజ్ఞత లేకపోవడం అలా ఉంచి, మనల్నే ఈసడించి పైపెచ్చు మనచే అవమానిస్తారు. అంది

రాణి నాకు సాయం చెయ్యడం ఏమిటి? అవమానంతో, పట్టలేనంత చిరాకూ అసహ్యం వేసి రాంబాబు తల తిరిగి పోసాగింది.

"వూ. . సరే. . . ఇంకో గొడు ఇంతటితో కట్టిపెట్టి వలుగురూ పడవడి భోజనం వేర్దురు గాని" అంది రవణమ్మ.

జరిగిందాన్నంతనీ ఆమె అంత తేలిగ్గా తీసిపారేస్తూంటే, రాంబాబుకి చిరచిరలాడింది

'నాకీ ఇంట్లో పద్ధతి వ్యవహారం ఏం నచ్చలేదు. మీకు డబ్బు లప్పు అల్పాధికమా నాలూ, పౌరుషాలూ, విలువలూ ఏం కనిపించడం లేదు. మీతోపాటు క్షణంక్షణం నైతిక పతనం చెందుతూ ఉండడమే ఇంట్లో, అన్నాడు రాంబాబు. ఎవ్వరూ మాట్లాడలేదు. తులశమ్మ కళ్లు మాత్రం ఒక్క నిమిషం తడి , మెరిశాయి.

(ఇంకావుంది)

మనోకోరికలు

1. మగపిల్లలింతండ్రికి కాబోయేవు అదపిల్లలతండ్రికి కావలసినవు
2. సత్రికల్లో పేరు లచ్చేయించుకోవడానికి ఒక మార్గం.
3. పెళ్లయేంత వరకే అని వివాహాలు, పెళ్లయిం తరువాత వివాదాలు.
4. తండ్రీబిడ్డ, అన్నా చెల్లెలు ప్రక్క ప్రక్కనే కూర్చొని చూడలేనంత "గొవు"గా రూపొందాయి.
5. హీరో "ప్రేమలు", విలన్ "లేవులు" అత్యంత పోర్నులో, పోర్నులో సహించే త్యాగగీరి.
6. వయోభేదాలు లేకుండా హీరోయిన్‌తో స్టెప్పులు, విలన్‌తో పరుగులుపందాల్లో సిల్లాపగడ దీరోహత్తుడు.
7. అస్తికుడు, నాస్తికుడు వాడోవాడాలకు ఏకైక కారణభూతం.
8. అవాస్తవికతకు, అసహజత్వానికి అద్దం పట్టినట్లుంటాయి.
9. తన "పర్యస్వాన్ని" "ప్రజోపయోగం" కోసం త్యాగించేయగం హీరోయిన్‌ను నష్టించగం రచయిత.
10. పరుగు "పెగడం" కోసం అనేక అవతారాలెత్త గలిగే "సామర్థ్యం గల" హీరోనుసృష్టించగం రచయిత.
11. నిర్వహించడానికి వీలు కాని ఏకైక విషయం.
12. రాజకీయ "వెద" రంగంలో తన పాపల్ని మట్టిపోకుంటా ప్రత్యర్థి పాపల్ని సర్వనాశనం చేయగల సమర్థురాలు.
13. నిన్న ఏ పార్టీకి చెందినవాడో, ఈరోజు ఏపార్టీకి చెందుతాడో, రేపు ఏ పార్టీకి చెందబోతాడో తనకే తెలియని "రాజకీయ చతురత" కలవాడు.
14. "సెరుగుట విరుగుటకే" అన్న సామెతను అబద్ధంచేసిన విషయం.
15. 'నిరుద్యోగ' పరికరాలను ఉత్పత్తి చేయడంలో తన సమర్థ్యాన్ని శక్తివంచన లేకుండా నిరూపించుకుంటున్న ఏకైక "కర్మాగారం".

కామని సత్యవతి, రాజంపల్లి [ప్రకాశం]

1. వరకట్నం : పెద్దవాళ్లనూరితే గాని ఈ వరకట్నం సమస్య మారదు.
2. వర్ణాంతర వివాహాలు : వర్ణాంతర వివాహాలు చేసుకునేవారు సంఘంలో వారికి ఎదురయ్యే సమస్యల్ని ధైర్యంగా ఎదుర్కొనే శక్తి ఉంటే తప్పకుండా చేసుకోవచ్చు
3. ప్రేమ వివాహాలు : ప్రేమ వివాహాలు చేసుకునే వారు పెద్దవాళ్ల అనుమతితో చేసుకుంటే మంచిది.
4. నేటి సినిమాలు : నేటి సినిమాలు అసహజంగాను, హాస్యాస్పదంగాను ఉంటున్నాయి.
5. నా అభిమాన నటి : నా అభిమాన నటి జయసుధ. ఈమె ఏ రకం పాత్రనేయినా జీవిస్తుంది తప్ప నటించదు.
6. నా అభిమాన నటుడు : నా అభిమాన నటుడు చంద్రమోహన్. ఈయన ఒకే రకమైన పాత్ర కాకుండా వివిధ రకాల పాత్రలను సమర్థవంతంగా పోషించగలడు.
7. దేవుడు : దేవుడు ఉన్నాడనే నా అభిప్రాయం.
8. మన నవలలు : ఈ మధ్య నవలలు చదువుతూంటే రచయిత [త్రి]లు సినిమాలను దృష్టిలో ఉంచుకొని వ్రాసున్నారేమో అనిపిస్తుంది.
9. నా అభిమాన రచయిత్రి : నా అభిమాన రచయిత్రి ముప్పాళ్ల రంగనాయకమ్మ.
10. నా అభిమాన రచయిత : నా అభిమాన రచయిత శ్రీ మంచి వెంకట రమణారావు గారు. ఈయన రచించిన కథల్లో వాస్తవికత ఉంటుంది.
11. నేటి రాజకీయాలు : నేటి రాజకీయ పార్టీల మధ్య వికాలి ప్రాయములేదు.
12. నా అభిమాన రాజకీయ నాయకులు : శ్రీమతి ఇందిరా గాంధీ.
13. నా అభిమాన రాజకీయ నాయకుడు : ఎవరూ లేరు.
14. నేటి వెలలు : నిత్యావసర వస్తువుల వెలలు ప్రభుత్వం నిర్ణయించిన వెలల కన్నా ఇంకా ఎక్కువ వెలకు అమ్ముతున్నదు కాణదారులపై చర్య తీసుకోవాలి.
15. నేటి విద్య : నేటి విద్యకుతగిన వసతులు ఉండటంలేదు.

రెవూ లేగం, పర్వాపురం.

ఏనాయకుని వీణ

అశ్వమేధమా? అమ్మాయి వివాహమా?

పూర్వకాలంలో ఎన్ని యజ్ఞ యాగాది క్రతువులు చేసినా లేని ఘనత అశ్వమేధ యాగం చేస్తే ఉండేది. అంటే అన్ని యాగాలు చెయడం కన్నా అశ్వ మేధ యాగం చేయడం కష్టమన్నమాట. ప్రస్తుత కాలంలో ఎన్ని రాజ ధర్మాలైనా అవలీలగా చేయవచ్చును. కాని ఒక కన్యాదానం చేయడం అంత తేలికైన విషయంగాదు. ప్రతి ఇంటా ప్రతిగృహాన్ని ఎదుర్కొంటున్న సమస్య ఇది. అయితే ఇందులో ఒక విచిత్రముంది. తాని సమస్యలో సతమతమవుతున్నా, తన వంతు వచ్చేసరికి సాధ్యమైతే మాత్రం లేక పోవడమనే బలహీనత కూడా ప్రతి గృహాన్నులోనూ ఉంది కనుకనే యీ అమ్మాయి ఒకటిమైంది. తిరిగి సమస్యగా తయారైంది. తన కుమార్తెకు కట్నం యిచ్చుకోలేక కళ్యాణం చేయలేక తాదెలా తికమక పడుతున్నా, కుమారుని వివాహం విషయంలోకట్నం రాబట్టడానికి తహతహలాడుతున్న గృహాను లెందరో ఉన్నారు.

నిజానికి తాను ఉదారంగా కుమారుని విషయంలో కట్నం తీసుకోకుండా వ్యవహరించినా,తన కుమార్తె విషయంలో ఎదుటవాళ్లు ఉదారంగా వ్యవహరిస్తారనే నమ్మకమేముంది? కనుకనేతప్పదాతప్పదు, తప్పులు తినకా తప్పదన్నట్టుగా అటు వారు తమ తమ ప్రయోజనాలనే పణంగా పెట్టుకోవడం జరుగుతోంది. క్రమానుగతంగా వేటికి విశ్వ రూపం దాల్చిందని చెప్పవచ్చు ప్రతి గృహాన్ని అంతమనాటి పోవడంతో కట్న కానుకలనిచ్చి అడపిల్లకు పెళ్లి చేయడం బహు కష్టసాధ్యమైపరై పోయింది. కనుకనే అశ్వమేధం కన్నా అమ్మాయి వివాహం భారమనిపిస్తోంది ప్రతి గృహస్థుకు.

అబ్బాయి లక్ష అమ్మాయి రక్ష.

ఈ మాటంటే దురాశలనుకుంటారు వాళ్లా నుంది. నిజానికిది దురాశ కాదు తప్పనిసరి. అమ్మాయి సరదుకుంది. అంతో ఇంతో ఉద్యోగం చేస్తూనూ ఉంది. పది రాళ్లు సంపాదిస్తూ ఉంది. ఇంతకూ దీని అందం ఎవరికొచ్చాలి? దీని సంపాదన, చదువు ఎవరికి కావాలి? అయినంటికి పిల్లనిస్తామని వెలలే అమ్మాయి బాబుకు అక్క ముట్టి చెప్పగలిగితే గడ పెక్కమన్నారు. ఏం చెయ్యం ఇంత సొమ్ముక్కడమంటి తేగలం. అందుకే మా అబ్బాయికి పిల్లనిస్తామని వస్తే లక్ష కట్నం కావాలన్నాం. తప్పేముందిచెప్పండి? అబ్బాయి లక్ష అమ్మాయికి రక్ష. ఇంతకు తప్ప గత్యంతరం లేదు మరి

సొమ్ము రావాలి! అది జేబు వేయాలి!

ఇస్తామన్న కట్నం సొమ్ము కాస్తా ముందుగానే యివ్వాలంటున్నారు.కాస్త కాలు చెయ్యి కూడతీసుకొని ఇస్తామన్న కట్నం సొమ్ము పెళ్లయినతర్వాత ఇద్దామనుకోవడానికి వీలు లేదు. నూటలోనే ఉంటోంది మీరు సొమ్ము యివ్వాలి అనుకుంటే మేము పెళ్లికి తరలి రావడానికి ఏర్పాటు చేసుకోవాలి. అలస్యం మీదేగాని, మా దేం. కాదంటున్నారు పెళ్లి కుమారుని తలిదండ్రులు.

కట్నానికే చస్తున్నాం గాని, సమ్మె బాటుకు గాదు.

ఒకవేళ తన కుమార్తెకు వివాహం చేయాలనినా బంధాలు చూపారు,పెళ్లి నచ్చింది. అని పుచ్చుకునేసరి యిం లేదు.

చెప్పండి అన్నారు పెండ్లి కుమారుని పెద్దలు. వాళ్లదిగే కట్నం కానుకలు ఇచ్చుకోలేక గృహస్థులు అడిగితే సంకేళ్లు వేయిస్తాను. ఎందుకుచేసుకోబోయాస్తాను అన్నాట్ట. . . అబ్బే అదేం లేదండి మా అబ్బాయికి మీ అమ్మాయి నచ్చలేదుట. మరెలా చేసుకోవడం. ముందు పిల్లకీ, పిల్లాడికి నచ్చాలిగా అంటూ స్టేలు పిడాయించి ఎవరికి వారు జారుకున్నారుట. అవును మరి. వర కట్నానికి చచ్చు ముంది గాని, పిల్ల నచ్చలేదని చెప్పడానికి చచ్చం లేదుగా. . .

అందరికీ అన్నీ నచ్చాలి

మొన్న మా ఇంటి ప్రక్క వాళ్లింటికి పెళ్లి ఖాళాస్తే మేమూ వెళ్లాం—పెండ్లి కుమారునికి పిల్ల నచ్చాలి.అయన తండ్రి గారికి కట్నం నచ్చాలి తల్లిగారికిచ్చే కానుకలు నచ్చాలి. ఆడబడుచులకు లాంచనాలు కుదరాలి. సరే పెండ్లి కుమార్తెకు ఏం నచ్చాలి. . . ఈ సమస్యలకు పరిష్కార మేమిటో?. . . .

— సత్యం శివకోటి

సినీ మారంగం

డాక్టర్ డి వి ఎస్. రాజు

ఎన్. టి. ఆర్. తో "సింహబలుడు" భారీ సోషల్ కలర్ చిత్రం 30 రోజుల్లో మైసూరులో తయారైంది. ఈ చిత్రాన్ని సమర్పించిన డి. వి. ఎస్. రాజు డాక్టర్ రాజుగా సినిమా రంగంలో అందరికీ పరిచితులు. 1940 లో పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు గ్రామంలో జన్మించారు భీమవరం, ఏ.వి.ఆర్. కాలేజీలో ఇంటర్మీడియట్ పదివాకలకత్తా మెడికల్ కాలేజీలో కాకినాడ గంగరాయ మెడికల్ కాలేజీలో మెడిసిన్ పూర్తి చేసి, మద్రాసు మెడికల్ కాలేజీలో నర్సింగ్ వ్యక్తులలో డిప్లొమా పొందారు. మూడేళ్లపాటు మద్రాసు జనరల్ హాస్పిటల్‌లో అసిస్టెంట్ సర్జన్‌గా పని చేశారు. 1972 నుంచి తల్లిగారి పేరున మద్రాసులో రెండు క్లినిక్‌లు నడుపుతున్నారు. చిన్నప్పటినుంచీ లలిత కళల పట్ల అభిమానం ఎక్కువ. తండ్రిగారి పేరున నెలకొల్పిన తిరుపతి ఫౌండేషన్స్ చిత్రాలకు ఈయన తమ్ముడు దాట్ల శ్రీరంగరాజు నిర్మాత. మరో తమ్ముడు బలరామరాజు కూడా చిత్ర నిర్మాణానికి ఉపక్రమించబోతున్నారు.

—జి. వి. జి.

విదేశ పర్యటన శుభాకాంక్షలు

ఆకుల వెంకటేశ్వర్లుగారు

ఆకుల శివరత్నంగారు

కౌలాలంపూర్‌లోజరిగిన రెండవ ప్రపంచ తెలుగు మహాసభలకు వెళ్లగా, సింగపూర్, జపాన్ పర్యటన ముగించుకొని స్వదేశమునకు వచ్చు సందర్భమున మా హార్దయపూర్వక శుభాకాంక్షలు.

అల్లుళ్లు	కుమార్తెలు
పువ్వాడ దుర్గాప్రసాద రావు	శివసాగేశ్వరమ్మ
దుంపా భాస్కర రావు	శివపార్వతి
చల్లా వెంకట సత్యనారాయణ	శివనాగమణి
మనుమరులు	కోడలు.
ఆకుల శివనాగేశ్వరరావు,	— విద్యావతి
ఆకుల శ్రీనివాసరాయణ.	మనుమలు, మనుమరాండ్రు

వనితాలోకం వ్యాసరచన పోటీ!

మొదటి బహుమతి	రు. 1000
రెండవ బహుమతి	రు. 750
మూడవ బహుమతి	రు. 500

ఇవి కాక మూడు ప్రత్యేక బహుమతులు రు. 100 చొప్పున

గడువు తేదీ : 31–5–1981

"నేటి వివాహ వ్యవస్థ"

మారుతున్న కాలంలో వనితాలోకం నేటి వివాహ వ్యవస్థని గురించి తెలుసుకుంటున్నదో తెలియజేసేందుకు ఒక వ్యాసరచన పోటీని నెలకొల్పుతున్నాము !

వనితాలోకం ఈ పోటీలో ఇలా పాలంగొని దీనిని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము

నిబంధనలు

★ రచనలు సరాసరి కాగితానికి ఒక వైపునే వ్రాసి ఉండాలి. అర పేజీ కాగితం (ఎక్సర్సైజు నోట్‌బుక్ కాగితానికి రెండు రెట్లు) మించరాదు. కవరుపైన "వనితాలోకం వ్యాసరచన పోటీ" అని రాయాలి.

★ రచన స్పష్టంగా తెలుగు లిపిలోనే ఉండాలి. వాత్మ(వతిమాత రచయిత్రి తన పేరు, పూర్తి చిరునామా (తెలుగు లిపిలో) రాసి ఉండాలి.

★ రచనలు సంపాదకుడు, ఆంధ్రపత్రిక, గాంధీనగర్, విజయవాడ—520003 లేదా సంపాదకుడు, ఆంధ్రపత్రిక, అక్షర్‌బాగ్, హైదరాబాదు—500029 కు పంపాలి.

★ రచనలు ఎట్టి ఇతివృత్తంతోనూ వ్రాసి పంపబడవు.

★ రచనలు 31–5–1981 న గాని, అంతకు ముందు గాని మా కార్యాలయానికి చేరాలి.

★ ఈ వ్యాస రచన పోటీలో వనితలు మాత్రమే పాలుగొనవచ్చు.

★ తుది నిర్ణయం సంపాదకులిదే. ఈ విషయమై ఉత్తరప్రత్యుత్తరాలు జరపబడవు.

★ పోటీ వివరాలు నిలయినంత త్వరలో ప్రచురించబడుతాయి.

★ ప్రతి రచనతోనూ క్రింది కూపను నింపి జతపరిచి పంపాలి.

పేరు .....

చిరునామా .....

.....

.....

నివేదనం

5–5–1981 మంగళవారం

శకం 1903, వైశాఖం—15

* మేషం:— ఒకానొక విశిష్ట కార్యం నెరవేరే మార్గమున్నది. మిత్ర బాంధవ సహాయం గలదినం. వ్యాపారం గాని, వ్యవహారం గాని, ఉద్యోగం గాని సుకరంగా సాగిపోయే దినం. క్రీడా రంగానకాశాలుంటాయి.
* వృషభం :— డబ్బు చిక్కుతుంది. ముఖ్య కార్యాలు నెరవేరుటకు, కావలసినన్ని అవకాశాలుంటాయి. అప్రయత్నంగా ధనం కూడా లభించే మార్గమున్నది.
* మిథునం:— మీ సహోదరులతో, పెద్దలతో, అధికారులతో, జేసిపోని యిబ్బందులు తెచ్చుకోకండి. అనవసరంగా పేచీలలో దిగే మార్గమున్నది. జాగ్రత్త.
* కర్కాటకం:— వ్యాపారం బాగాసాగటం క్రయ విక్రయాలలో లాభం గడించటం నలుగురలో విశేషాదరం సంపాదించటం, కళారంగంలో ఖ్యాతి సంపాదించే మార్గం ఏర్పడటం విశేషం.
* సింహం:— కించిత్తు అదాయం బంధువుల యింట శుభ కార్యం నిమిత్తం పోవలసి రావటం, యింకా యితరత్రా ప్రయాణాలు చేయవలసి రావటం, దిన లక్షణం.
* కన్య:— న్యాయవాదులకు, విద్వాంసులకు, రచయితలకు , పత్రికా ప్రకటన కర్తలకు, పాఠకులకు, గుమాస్తాగిరిలో పరిశ్రమించే వారికి ఉత్తమ దినం.
* తులం:— వ్యాపారం బాగా సాగుతుంది. ఏదో విధంగా ఆశించిన ధనం చేతికందుతుంది. మీ మాటకు, మనులకు అడ్డు ఆగిలే వారుంటారు. గ్రహించండి.
* వృశ్చికం:— పనుల తొందరలో పొరపాటులు ఏమైనా పోగొట్టుకుంటారేమో! ఇతరుల చేతి నుండి రావలసినధనము కొంతే రాగలదు. 'పరహస్తం గతం గతః' అన్నట్లు అవుతుంది. వ్యాపారలోపం లేదు.
* ధనుస్సు:— చిత్రలంగ ఖ్యాతి అతిశయించే మార్గమున్నది. కళారంగంలో అవకాశాలుండగలవు. ఆతురతతో చేసిన పనులలో ఆటంకాలు రాగలవు. అశించిన పనులు జరుగక యిబ్బందులు పాలుకాగలరు.
* మకరం:— దినం ఉత్తమ ఫలదాయకం. తోడి వారితోనో, మిత్రులతోనో విభేదాలు రావచ్చు. ఒకానొక విషయంలో ఆంతా అయోమయం గా పరిణమించగలదు.
* కుంభం:— పత్రికా ప్రకటనలో, చిత్ర రంగ వ్యాపారంలో కాయ కష్టం చేసుకొని వారికి, కార్మికులకు , యంత్రాంగంలో పరిచయమున్న వారికి లాభదాయక దినం.
* మీనం:— రాశికి రెంటగల గ్రహకూటమి, ధనాదాయంలో అభివృద్ధికి దోహదం చేయునున్నది. గ్రహించి ప్రయత్నించండి. అదాయమున్నది. వాహనంతోకి ప్రయాణ సూచక దినంగా భావించండి. తోడివారితో పుర్వణలు దిగకండి.

విద్వాన్ కొలనత్నారంగయ్యశాస్త్రి

కిష్కింధకాండ

యామిజాల పద్మనాభస్వామి

17 వ వారం

ఇక్ష్వాకూణా మియంభూమి:
సశైల వనకాననా
మృగ పక్షి మనుష్యాణాం
నిగ్రహ ప్రగ్రహౌవసి 6

కొండలతో, కోనలతో, వనాలతో పెద్ద పెద్ద అడవులతోఉన్నదీ భూమి ఇక్ష్వాకు వంశీయుల అధికారములో ఉంది. అలాగే యీ సీతయుండున్న నుగ పక్షి మనుష్యులు మంచి చెడ్డలను నష్టి శిక్షించడం శిక్షించడం అనేది కూడా వారికే తెల్సింది.

తాం పాలయతి ధర్మాత్మా
భరత స్సత్యవాన్ ఋజుః
ధర్మకామార్థ తత్వజ్ఞః
నిగ్రహానుగ్రహౌ రతః 7

ఆ యీ సీతను ప్రస్తుతం భరతుడు పాలిస్తున్నాడు. అతడు ధర్మ రతుడు. పురుషార్థములు తత్వము నెరిగిన సత్యవ్రతుడు. ఋజువర్తనుడు. దుష్ట శిక్షణలో శిష్ట రక్షణలో నిష్పక్షిగా కంగా నడిచే బుద్ధిమంతుడు.

నయజ్ఞ: వినయ శ్శ్రేష్ఠో
యస్మిన్ సత్యం చ సుస్థిరం
విక్రమశ్చ యథా దృష్ట:
స రాజా దేశ కాలవిత్ 8

నీతి, నిజాయితీ, అడకువ పరాక్రమము అనేవి అతడికి ప్రతిబింబాలు. దేశ కాలాలను తెలిసిన ఏకైక భరతుడు.

తస్య ధర్మక్రియా దేశా
వయమన్యే చ పార్థివా:
వరదాతా పరమాం కృత్వాం
ధర్మ సంతాన మిచ్ఛన: 9

ధర్మ సంరక్షణ లక్ష్యముగా అతడి ఆజ్ఞ ననుసరించి మేమూ, మిగతా రాజులమ్నా యీ నేలపై నడుచుకుంటున్నాము.

(అతడు ధర్మాధికారి. అతని ఆజ్ఞ ప్రకారము మేము ధర్మ రక్షణకు పూనుకుంటాము అతని ఏలుబడిలో ధర్మ బాటపై రాజ ప్రతినిధులుగా పంచరిస్తున్నాము)

తస్మిన్ నృపతి శార్దూలే
భరతే ధర్మ వత్సలే
పాలయ త్యఖిలాం పృథ్వీం
కశ్చరే ద్ధర్మ నిగ్రహమ్ 10

ధర్మ ప్రతిష్ఠనను జీవిత లక్ష్యముగా యీ భరణి నంతనూ ఏలుతూన్న ఆ రాజమాణిక్యం పరిపాలనలో ఇక ధర్మహాని చేయగలవాడెవ్వడు?

తేనయం ధర్మ విభ్రష్టం
స్వధర్మే పరమే స్థితా:
భరతాజ్ఞాం పురస్కృత్య
నిగ్రహ్ణామో యథా విధి 11

ధర్మవత్సలుడు భరతుడు నియమించిన స్వధర్మ పరిపాలకులం మేము. అతని ఆజ్ఞనుసరించి ధర్మ భ్రష్టుణ్ణి యథా శాస్త్రముగా శిక్షిస్తాము.

(సశేషం)

మా ఊరు సమస్య

(క్రింది మా వూరు సమస్య ఎంతమంది వారందరికీ ఒక నెల రోజులపాటు అంధ్ర పత్రిక పంపుతాము. పాఠకుల్ని బట్టి విజయవాడ హైదరాబాదు పేపర్లలో ఏదో ఒకటి పంపగలము. గ్రామ సమస్యలు మాత్రమే వ్రాసి పంపవలెను.)

దువ్వూరు

మా కాలేజీకి గ్రంథాయం లేదు. మావూరివాళ్కి పాయుశాలానాసదుపాయం లేదు.

బి. లక్ష్మీపరసయ్య, దువ్వూరు. పుల్లారెడ్డి పోస్టు, ప్రొద్దుటూరు తాలూకా. [కడప].

వెనిగండ్ల

ఇక్కడ వీధి దీపాలు వెలగవు మాకు బస్ రూటు లేదు

కొంకెపూడి నాగేశ్వరరావు, వెనిగండ్ల. [గుంటూరు].

ఆలంపూరు

మా వూరిలో ఉన్నత పాఠశాల పాటశాలకి భవనం లేదు.

జానీదీపాషా ఆక్టివ్ పేటు,ఆలంపూరు 509152.

అంతర్జాతీయ సమష్టి నిధి ఏర్పాటు: "ఓపెక్" ఆలోచన

న్యూఢిల్లీ, మే 4:

నూనె మరుల అభివృద్ధి, సరఫరాలను పెంపొందించు కొనేందుకు అంతర్జాతీయంగా సమష్టినిధి ఒకదానిని ఏర్పాటు చేయాలని "ఓపెక్ దేశాలు ఆలోచిస్తున్నాయి.

ఈ విధి నుంచి ఫలితాలు విడుగాలదని తాము అనుకుంటున్నామని "ఓపెక్ ప్రధాన కార్యదర్శి రేనిజి అర్టిజ అన్నారు. ఈనిధి ఎప్పుడు ఏర్పాటు అయ్యేదీ ఆయన రాసిన ఒక వ్యాసంలో చెప్పలేకపోయారు. ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ లేగ సంస్థ పెట్టుబడిలో తమ పారిశ్రామిక సౌకర్యాలను అధునికం చేసుకోడానికి ఇందు వల్ల వీలు ఏర్పడగల దన్నారు.

తమ దేశాలలో ఉత్పత్తి అయ్యే నూనె ధరను నిర్ణయించే హక్కు తమకే ఉండాలని 1970 లో "ఒపెక్ దేశాలు చేసిన నిర్ణయాన్ని విపరిస్తూ, అలా చేయడం ఎల్లవే వర్ధమాన దేశాలలో ఈ దేశాలకు గౌరవం, మన్నన పెరిగాయన్నారు.

